# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 90 పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 02 - ఏప్రిల్ - 2025


## హెచ్‌సీయూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి..

●అభివృద్ధి పేరు చెప్పి తొండలు కూడా గుడ్లు పెట్టని ఎండిన భూములు అంటూ గిరిజన గూడాలపై పడ్డారని విమర్శించారు.

●హెచ్‌సీయూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి". కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

●ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ"

●విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సీఎం రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడారు.. మొదట పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పిపేద ప్రజల ఇండ్లను బుల్డోజర్లతో కూల గొట్టించారని, అభివృద్ధి పేరు చెప్పి తొండలు కూడా గుడ్లు పెట్టని ఎండిన భూములు అంటూ గిరిజన గూడాలపై పడ్డారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నడుపుతున్నది ప్రభుత్వమా లేక బుల్డోజర్ కంపెనీనా అని వ్యాఖ్యానించారు. మిగతా..2లో

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం

అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం

తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి



హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## వాటిని కొనేందుకు ప్రభుత్వం సిద్ధం



●పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి

●రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం

●రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలు

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



★కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ఏపీ ప్రభుత్వం

★ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల

★నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

## తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

●ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వెల్లడి

●ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురుస్తుందన్న వాతావరణ కేంద్రం

●గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదు కావొచ్చని తెలిపిన అధికారి

2లో



## సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే... అడుగు గడప దాటడం లేదు

▶ 'ఎక్స్' వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీసిన బీఆర్ఎస్ నేత

▶ మాటిచ్చి మోసం చేయడం సీఎంకు అలవాటుగా మారిందని విమర్శ

▶ సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయన్న హరీశ్ రావు

▶ డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదని ఫైర్



సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీస్తూ హరీశ్ రావు పోస్టు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి

## చిన్నపాటి మనస్పర్థలకే అలుగుతారా - వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలి




వివరాలు 2లో..

▶ అనకాపల్లి జిల్లాలోని యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమావేశం

▶ అనంతరం 4 వరుసల రహదారికి శంకుస్థాపన

▶ కార్యకర్తలు సొంతకాళ్లపై నిలబడాలని వారికి ఉపాధి కల్పించాలని చంద్రబాబు నిత్యం

▶ అన్ని రంగాల్లో తెలుగువాళ్లు నెంబర్‌వన్‌గా ఉండాలనేదే మన కుటుంబ ప్రభుత్వ లక్ష్యమని

▶ అందరు నేతలు, కార్యకర్తలు కుటుంబ ధర్మం పాటించాల్సిందేనని ఆదేశించారు.

అమరావతి : టీడీపీ కార్యకర్తలకు ప్రమాదబీమా మరింత పెంచుతున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. కార్యకర్తలు చిన్న చిన్న విషయాలకు కూడా అలుగుతున్నారని, చిన్నపాటి మనస్పర్థలు వస్తే అలగడం సరికాదని చెప్పారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అలకలకు వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టాలని మంత్రి లోకేశ్ సూచించారు. మొన్నటి ఎన్నికల్లో 58 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చామని అలాంటి మనం మరింత ఉత్సాహంతో పని చేయాలని చెప్పుకొచ్చారు. చిన్న కుటుంబంలోనే గొడవలు ఉంటాయని కానీ ఇంత పెద్ద పార్టీలో ఉండవా అని అన్నారు. మీ సమస్యలు పరిష్కారం కాకుంటే ఇన్‌ఛార్జి మంత్రులను కలవాలని సూచించారు.

**చిన్నపాటి మనస్పర్థలకే అలుగుతారా - వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలి: మంత్రి లోకేశ్**

గ్రామంలోని చిన్న సమస్యలు కూడా తనకు తీసుకొచ్చి ఇస్తున్నారని మంత్రి లోకేశ్ వెల్లడించారు.

## పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు గౌరవంగా ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

▶▶ బాపట్ల జిల్లాలోని గొల్లపాలెంలో పింఛన్లు పంపిణీ చేసిన సీఎం


▶▶ అనంతరం నిర్వహించిన సభలో కీలక వ్యాఖ్యలు

▶▶ పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు - గౌరవంగా ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

▶▶ పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

▶▶ పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని స్పష్టం

▶▶ కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామని



వివరాలు 2లో..

అమరావతి: వైఎస్సార్సీపీ హయాంలో నొక్కిన బటన్లన్నీ కూటమి ప్రభుత్వమిచ్చే పింఛన్లతో సమానమని సీఎం చంద్రబాబు అన్నారు. బాపట్ల జిల్లా చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రజాసేవలో పింఛన్ డబ్బులు ఇచ్చే కార్యక్రమం చేపట్టానని తెలిపారు. కలెక్టర్, మంత్రులు, కిందిస్థాయి సిబ్బంది వరకు ప్రజల వద్దకు రావాలని ప్రజలే ముందు ఆ తర్వాతే మిగతా పనులని తెలిపారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు - గౌరవంగా ఇవ్వాలి: సీఎం చంద్రబాబు ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పని చేస్తున్నానని సీఎం అన్నారు. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలో చెప్పానని ఆ మాట ప్రకారం ముందుకెళ్తున్నామని వివరించారు. ఏప్రిల్ నుంచే పెంచిన పింఛన్లు అమలు చేస్తున్నామని దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నామని కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోందని అన్నారు. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని స్పష్టం చేశారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్?కు అవసరమైన సాయం అందిస్తాం: సీఎం చంద్రబాబు**

పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతోనే: పింఛన్ల రూపంలో రాష్ట్రవ్యాప్తంగా నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని కానీ ఇప్పుడు ఒక నెల తీసుకోకపోతే 2 లేదా 3ల నెలలో తీసుకునే అవకాశం కల్పించామని అన్నారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారని

# పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు - గౌరవంగా ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

ఆ డబ్బును మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుందని కానీ పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతుందా? లేదా? తెలుసుకుంటున్నాను. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు దానిని గౌరవంగా ఇవ్వాలని చెబుతున్నాం. నెలలో తొలిరోజే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. సంక్షేమం ఇవ్వలేదనేవారు కళ్లుంటే చూడాలి, మనసుంటే ఆలోచించాలి. ఎవరైనా వచ్చి ఏమిచ్చారని అడిగితే ధైర్యంగా చెప్పి నిలదీయాలి. ఇంక రాబోయే రోజుల్లో మరింత మెరుగైన ఫలితాలు ప్రజలకు వస్తాయి.

# హెచ్‌సీయూ భూములపై రాజకీయ రగడ..

కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకానికి తెరలేపుతూ ప్రభుత్వ భూములను అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కార్యక్రమానికి తెర

కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకానికి తెరలేపుతూ ప్రభుత్వ భూములను అప్పనంగా

హైదరాబాద్: హెచ్?సీయూ భూముల వ్యవహారంపై రాజకీయ రగడ కొనసాగుతోంది. మంగళవారం హెచ్?సీయూకు వెళతామని బీజేపీ ప్రజాప్రతినిధుల బృందం తెలిపింది. దీంతో హైదర్‌గూడ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర పోలీసులు మోహరించారు. పలువురు బీజేపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హెచ్?సీయూకు బయలుదేరిన బీజేపీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకానికి తెరలేపుతూ ప్రభుత్వ భూములను అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కార్యక్రమానికి తెర లేపిందంటూ బీజేపీ ఆందోళనకు పిలుపిచ్చింది. గత రెండు రోజులుగా వరుసగా బీజేపీతోపాటు బీజేవైఎం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఆందోళనకు పిలుపిచ్చాయి.

హెచ్‌సియూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి..

### హైదర్‌గూడ వద్ద ఉద్రిక్తత..

మంగళవారం ఉదయం బీజేపీ ఎమ్మెల్యేలు హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుంచి బయలుదేరి.. హెచ్?సీయూ భూముల వద్దకు చేరుకుని అక్కడ బాధిత విద్యార్థులతోపాటుగా హెచ్‌సీయూ యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడేందుకు సమాయత్తమవుతున్న నేపథ్యంలో ఇందుకు అనుమతి లేదంటూ పోలీసులు బీజేపీ నేతలను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. బీజేపీ ముఖ్యనేతలు బయటకు రాకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ క్రమంలో బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. ఉద్రిక్తత పరిస్థితుల నడుమ పోలీసులు బీజేపీ నేతలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు ఎన్ని అవాంతరాలు, ఇబ్బందులు ఎదురైనా హెచ్?సీయూ భూములు అమ్మే విషయంలో వెనక్కి తగ్గేదేలేదని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

### విద్యార్థి సంఘాలు తరగతుల బహిష్కరణ..

ఆ నిధులను సంక్షేమ పథకాలకు వినియోగించే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇదే తరహా అంశానికి తెరలేపింది. అప్పట్లో టీపీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మే కార్యక్రమానికి తెరలేపిందని విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన సీఎం అయిన తర్వాత కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి భూముల అమ్మకానికి తెరలేపారంటూ బీజేపీ పెద్ద ఎత్తున ఆందోళనకు పిలుపిచ్చింది. మరోవైపు హెచ్?సీయూ భూములపై విద్యార్థుల ఆందోళన కొనసాగుతోంది. విద్యార్థి సంఘాలు ఇవాళ తరగతుల బహిష్కరణకు పిలుపునిచ్చాయి. నిరసనలు ఉధృతం చేయాలని నిర్ణయించాయి. హెచ్?సీయూ భూముల వేలాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోంది.

### యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత

మరోవైపు యూనివర్సిటీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ గో బ్యాక్ అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తున్నారు. పరిస్థితి అదుపుతప్పడంతో పలువురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భూములు వేలంపై ప్లకార్డులతో విద్యార్థులు నిరసన తెలుపుతున్నారు. ఇంచు భూమి కూడా వదులుకోమంటూ విద్యార్థులు నినాదాలు చేస్తున్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని విద్యార్థులు చేపట్టారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే... అడుగు గడప దాటడం లేదు

ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ అదే ముచ్చట చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి..? దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు... ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు. కొత్త సంవత్సరం రైతులకు చేదు అనుభవాన్ని మిగుల్చింది ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ గారు నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు. డేట్లు మారుతున్నాయి, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప, రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బీఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడిక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. భూఉపరితలం వేడెక్కడం, ద్రోణి ప్రభావం కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రేపటి నుంచి రెండు రోజుల పాటు ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. వర్షాల కారణంగా రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని ఆయన చెప్పారు. ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నాగర్ కర్నూలు, గద్వాల, నారాయణపేట, పెద్దపల్లి, కరీంనగర్, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వనపర్తి మొదలైన జిల్లాల్లో ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులతో కూడిన వర్షం, వడగండ్ల వాన కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# స్పష్టమైన అజెండాతో అధికారంలోకి వచ్చిన ట్రంప్,

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. అప్పుడే ఆయన ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా యాత్రకు రంగం సిద్ధం చేశారు. ఆ వెంటనే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనూ జైశంకర్ పాల్గొన్నారు. తరవాత ప్రధాని మోదీ వాషింగ్టన్ వెళ్లి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తోనూ భేటీ అయ్యారు. ప్రపంచ రాజకీయాల్లో తన సైనిక, ఆర్థిక, రాజకీయ పాత్రపై అగ్రరాజ్యం అమెరికా పునర్విమర్శ చేసుకుంటోంది. ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ జాతీయ, అంతర్జాతీయ విధానాలను సమూలంగా మార్చేందుకు ఉపక్రమించారు. ఇలాంటి తరుణంలో వాషింగ్టన్‌తో భారత్ ఎలా మెలగాలి? అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. అప్పుడే ఆయన ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా యాత్రకు రంగం సిద్ధం చేశారు. ఆ వెంటనే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలోనూ జైశంకర్ పాల్గొన్నారు. తరవాత ప్రధాని మోదీ వాషింగ్టన్ వెళ్లి అధ్యక్షుడు ట్రంప్‌తోపాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తోనూ భేటీ అయ్యారు. ఇంకా అమెరికా జాతీయ ఇంటెలిజెన్స్ సంస్థల డైరెక్టర్ తులసీ గాబర్డ్, ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి, జాతీయ భద్రతా సలహాదారు మైకేల్ వాల్ట్జ్ తదితర ముఖ్యులతో సమావేశమయ్యారు. తద్వారా ట్రంప్, ఆయన పాలనా బృందం మనస్తత్వాన్నీ, విధానాలనూ అర్థం చేసుకోవడం ప్రధాని మోదీకి వీలైంది. ఆయన బృందం- సత్వరమే దాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. గత ప్రభుత్వాలు అడ్డూఆపూలేని ప్రపంచీకరణ విధానాలు చేపట్టడంవల్ల అమెరికాలో పారిశ్రామికోత్పత్తి బాగా దెబ్బతిందని ట్రంప్ భావిస్తున్నారు. తమ గడ్డపైకి ఇబ్బడిముబ్బడిగా వలసలు రావడం వల్ల అమెరికన్ల విలక్షణ అస్తిత్వం ప్రమాదంలో పడిందంటున్నారు. అమెరికాకు పూర్వ వైభవం తీసుకురావాలంటే వలస విధానాలను సమూలంగా సంస్కరించడంతో పాటు, అధిక సుంకాలు విధించడం ఆవశ్యకమని ఆయన నమ్ముతున్నారు. విదేశీ దిగుమతులను తగ్గించి, స్వదేశీ ఉత్పత్తిని పెంచే మార్గంగా అధిక సుంకాలను పరిగణిస్తున్నారు. నేడు అమెరికా రాజకీయాల్లో సుంకాలు, వలసలే ప్రధానాంశాలుగా మారాయి. ఈ క్రమంలో అక్రమ వలసదారులకు సంకెళ్లు వేసి విమానాల్లో ఇండియాకు తరలిస్తున్నా, గట్టిగా ఖండనలు వినపడలేదు! అమెరికాతో వాణిజ్యం సాగిస్తున్న పది ప్రధాన దేశాల్లో ఇండియా ఒకటి. మన దేశానికి వాషింగ్టన్‌తో వాణిజ్య మిగులే ఉంది తప్ప, లోటు లేదు. దీన్ని చెడగొట్టుకోకూడదని దిల్లీ భావిస్తోంది. ఇండియా తమ వస్తువులపై అధిక సుంకం విధిస్తోందని, దానివల్ల అమెరికా కంపెనీలు భారతీయ మార్కెట్లో ప్రతికూలతను ఎదుర్కొంటున్నాయని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో అమలులోకి వచ్చేలా ప్రతీకార సుంకాలనూ ఆయన ప్రకటించారు కూడా. మోదీ పర్యటనలో భారతీయ ప్రతినిధి బృందం సుంకాల ఊసు ఎత్తకుండా సంయమనం పాటించింది. కానీ, ఆ పర్యటన ముగింపులో విడుదలైన సంయుక్త ప్రకటన మాత్రం- వాణిజ్యపరమైన తేడాపాడాలను పరిష్కరించుకోవడానికి రెండు దేశాలు చర్చించినట్లు తెలిపింది. ఈ ఏడాది చివరికల్లా ఉభయతారకమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు వెల్లడించింది. రానున్న అయిదేళ్లలో భారత్-అమెరికా వాణిజ్యాన్ని 50వేల కోట్ల డాలర్లకు తీసుకెళ్లాలని నేతలు నిశ్చయించారు. అగ్రరాజ్యం నుంచి మరింత చమురు, వంట గ్యాస్‌తో పాటు ఇతర ఇంధన వాయువులను దిగుమతి చేసుకోవాలని ఇండియా భావిస్తోంది. దీనివల్ల రెండు దేశాల వాణిజ్య పరిమాణం పెరుగుతుంది. చిన్నపాటి ఆధునిక మాడ్యులర్ అణు రియాక్టర్ల ద్వారా భారత్‌లో అణు విద్యుదుత్పాదనను పెంచాలని నిర్ణయించారు. అధిక పెట్టుబడులు, వినూత్న విధానాలతో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంపొందించుకోవాలని భారత్, అమెరికాలు భావిస్తున్నాయి. అక్రమంగా అమెరికాలో ఉంటున్న భారతీయుల్ని వెనక్కి తీసుకోవడానికి దిల్లీ అంగీకరించింది.

# హెచ్‌సియూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాదులో విదేశీయురాలిపై దారుణం..

ఇంకా "నువ్వు ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధివా లేక రియల్ ఎస్టేట్ ఏజెంట్‌వా.. విధ్వంసం ఒక్కటే నీ ఎజెండా ఖజానాకు కాసులు నింపుకోవడమే నీ లక్ష్యం ఎలవు దినాల్లో, అర్ధరాత్రి నీ బుల్డోజర్లు ఎందుకు నడుస్తున్నాయి ముఖ్యమంత్రి... కోర్టులు అంటే ఎందుకు నీకు అంత భయం హెచ్‌సీయూ భూముల వెనుక దాస్తున్న నిజం ఏమిటి". కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

### హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు..

కాగా "రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు.. విద్యార్థుల తరపున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా.. అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీల్లో 45,000 ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. 400 ఎకరాలపై ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వందలాది బుల్డోజర్లతో అక్కడున్న చెట్లు, జంతువులను చంపి.. మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. హెచ్‌సీయూ చుట్టూ ఉన్న పచ్చదనాన్ని కాపాడుకోగలిగితే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని.. లేదంటే ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

# చిన్నపాటి మనస్పర్థలకే అలుగుతారా - వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలి

మొదటి పేజీ తరువాయి

గ్రామస్థాయి సమస్యలను తహశీల్దార్, వీఆర్‌వోలు పరిష్కరించాలని తెలిపారు. కార్యకర్తలు సొంతకాళ్లపై నిలబడాలని వారికి ఉపాధి కల్పించాలని చంద్రబాబు నిత్యం చెబుతుంటారని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో మనందరిని అడుగడుగునా అడ్డుకున్నారని గుర్తు చేశారు. అందరు నేతలు, కార్యకర్తలు కూటమి ధర్మం పాటించాల్సిందేనని ఆదేశించారు. అన్ని రంగాల్లో తెలుగువాళ్లు నెంబర్‌వన్‌గా ఉండాలనేదే మన కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేశ్ తెలిపారు.

### సహాయ సహకారాలందిస్తాం - క్యాన్సర్ బాధితురాలికి మంత్రి అనిత వీడియో కాల్

ఎవరూ అధైర్యపడవద్దు: యలమంచిలి నియోజకవర్గంలో 41,000 సభ్యత్వం నమోదు చేసినందుకు లోకేశ్ అభినందనలు తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలు అన్నీ తన దగ్గర ఉన్నాయని ఎవరు పని చేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తామని, ఈ విషయంలో పార్టీ చాలా క్లారిటీతో ఉందని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అయిదేళ్లు ఉంటుందని తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని ఎవరూ అధైర్యపడవద్దని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చారు. గుంతల




రోడ్ల నుంచి మోక్షం: కార్యకర్తలతో భేటీ అనంతరం అచ్యుతాపురం - అనకాపల్లి 4 వరుసల రహదారికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. అలాగే కూడలిలో ఫ్లైఓవర్‌తో పాటు 243 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సభాపతి అయ్యన్న, హోంమంత్రి అనిత, ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అధికారంలోకి రాగానే గుంతల రోడ్ల నుంచి మోక్షం కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నామని లోకేశ్? తెలిపారు.

# వాటిని కొనేందుకు ప్రభుత్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి

సిద్దిపేట, ఏప్రిల్ 1: జిల్లాలోని హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సేర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ (మంగళవారం) ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో మొదటి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పోతారంలో ప్రారంభించుకున్నామన్నారు. పచ్చివడ్ల పేరుతో పంటల వద్ద అమ్ముకునే ప్రయత్నం చేయొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొస్తే మద్దతు ధర వస్తుందని తెలిపారు. తూకంలో మోసం లేకుండా, డబ్బుల పేమెంట్ విషయంలో కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 'గతంలో ఓ ఆసామి మా గ్రామంలో ధాన్యం కొనుగోలు చేసుకుని పోయాడు డబ్బులు ఇవ్వలేదని నా దగ్గరికి వచ్చారు. అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రభుత్వమే మీ దగ్గర ధాన్యం కొనుగోలు చేస్తుంది ' అని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఈరోజు ప్రారంభం చేసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు సంబంధించి భవిష్యత్తులో ఇంకా అనేక ప్రయోజనాలు కలిగించేలా నిర్ణయం తీసుకుంటుందన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామన్నారు. అగ్రికల్చరల్ పనిముట్లు మండల సమైక్యాల ద్వారా ఇచ్చి రైతులకు ఉపయోగపడేలా చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు, సమైక్య సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే గ్రామాల్లో జరుగుతుందని.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తామని తెలిపారు. ఫేస్ -1, ఫేస్ -2 కింద ఇల్లు మొత్తం లేనివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే విధంగా గ్రామంలో నిర్ణయం తీసుకోవాలన్నారు.



హెచ్ సీ యు భూముల వివాదంపై రాజకీయ రగడ

ఈరోజు నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు, ఉద్యోగులకు, మహిళలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు ముందుకు తీసుకుపోయేలా ప్రభుత్వాన్ని అక్కా చెల్లెళ్లు ఆశీర్వదించాలని కోరారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు త్వరగా పూర్తిచేసి పంటలకు నీళ్లు అందిస్తామని... రైతులకు ఇబ్బంది అయినా అందరూ సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు... ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు.

### నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.



జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం తిరకాసు


త్రిభాషా సూత్రం ఇప్పుడు మళ్లీ ప్రధాన సమస్యగా ముందుకు వచ్చింది. తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పి.ఎమ్.శ్రీ ఒప్పందంపై సంతకం పెట్టకపోవడం, త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి నిరాకరించడం, అసలు 'జాతీయ విద్యావిధానం%-%2020'ని తిరస్కరించడంతో కేంద్రం తమిళనాడుకు ఇవ్వవలసిన విద్యారంగ నిధులు రెండువేల కోట్ల రూపాయిలు నిలిపివేసింది. దీంతో ఇది పెద్ద చర్చగా మారింది. కేంద్రం ఒక విద్యా విధానాన్ని రూపొందించి, దానిని రాష్ట్రాలు తప్పనిసరిగా అమలు జరపాలని నిర్బంధించడం, అమలు చేయకపోతే నిధులు ఆపివేస్తామనడం అన్యాయమైన విషయం. ఇంతకు ముందెన్నడూ ఇలా జరగలేదు. రాజ్యాంగకర్తలు విద్యను రాష్ట్ర జాబితాలో పెట్టారు. ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలోకి మార్చింది. తిరిగి విద్యను రాష్ట్ర జాబితాకు మార్చాలనే డిమాండు ముందుకు వస్తున్న తరుణంలో కేంద్ర విద్యావిధానాన్ని ప్రతి రాష్ట్రం విధిగా అమలు జరపాలని నిర్బంధం చేయడం ప్రస్తుత చర్చకు కారణం అయింది. కేంద్ర ప్రభుత్వం జూలై 29, 2020న 'జాతీయ విద్యా విధానం%-%2020' (ఎన్.ఇ.పి%-%2020) పేరున ఒక విధాన పత్రాన్ని ప్రకటించింది. దీనిని ఏ దశలో కూడా పార్లమెంటులో చర్చకు పెట్టలేదు. అటువంటప్పుడు వివిధ రాష్ట్రాల చట్టసభల్లో చర్చకు పెట్టడం అనే సమస్యే తలెత్తదు. దీనిని జాతీయ విద్యా విధానం అనడం కంటే కేంద్ర ప్రభుత్వ విద్యా విధానం అనడం సబబుగా ఉంటుంది. ఈ విద్యా విధానంలో చాలా సమస్యలున్నాయి. ఎ) ఇది విద్యా వ్యాపారాన్ని రద్దు చేయలేదు సరికదా, ప్రభుత్వ విద్యా సంస్థలకు నిధులు నిరాకరిస్తూ, ప్రతి విశ్వవిద్యాలయం తనకు అవసరమైన నిధులను తానే సమకూర్చుకోవాలని చెప్తుంది. ఇది ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫీజుల పెంపుదలకు, పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య నిరాకరణకు కారణమవుతున్నది. ఈ మధ్య విడుదల అయిన యు.జి.సి ముసాయిదా విధానంలో విశ్వవిద్యాలయాల్లో పదోన్నతులు కోరే అభ్యర్థులు విశ్వవిద్యాలయాలకు నిధులు సమకూర్చే ప్రాజెక్టులను చేపట్టాలని, పదోన్నతి కల్పించడంలో వివిధ రూపాల్లో వారు సమకూర్చగల నిధులు ఒక ప్రధాన అంశంగా ఉంటాయని ప్రతిపాదించిన విషయం విదితమే. బి) ఈ విధానం విద్యారంగ విషయాలపై అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం చేతుల్లో కేంద్రీకరిస్తుంది. పాఠశాల పాఠ్యపుస్తకాలను సొంతంగా రాసుకునే హక్కు కూడా రాష్ట్రాలకు లేదు. వాటిని కేంద్రమే రూపొందిస్తుంది, రాష్ట్రాలు ఉపయోగించుకోవాలి. ఈ కేంద్ర విద్యా విధానం ప్రకారం దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో కోర్సులు, చివరికి పరిశోధనలు (నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా) కూడా కేంద్రమే నిర్ణయిస్తుంది. ముందుగా సూచించిన యు.జి.సి సర్క్యులర్ 'రాష్ట్రాలు స్థాపించి నిర్వహిస్తున్న విశ్వవిద్యాలయాలకు ఉప కులపతుల నియామకంలో' రాష్ట్ర ప్రభుత్వాలకు పాత్రలేని విధానాన్ని ప్రతిపాదించింది. అయితే ఈ విషయం కొత్తది కాదు. ఇది ఎన్.ఇ.పి%-%2020లో ఉంది. సి) ఈ విద్యావిధానం సామాజిక న్యాయానికి పాతర వేసింది. 66 పేజీల విధాన పత్రంలో 'సామాజిక న్యాయం' అన్న పదబంధంగాని, రిజర్వేషన్లు అనే పదంగాని కనిపించదు. మరల యు.జి.సి సర్క్యులర్‌లోనే రిజర్వేషన్లు నీరుగార్చడానికి సాక్ష్యాలు కనిపిస్తాయి. యు.జి.సి సర్క్యులర్‌లో ఎస్సీ, ఎస్టీ, నాన్ క్రీమీలేయర్ బీసీ, ఇ.బి.సి, అంగవైకల్యం ఉన్న వారికి నిర్దిష్ట శాతాల్లో రిజర్వేషన్ ఇస్తున్నట్లు పేర్కొనలేదు. 5శాతం మార్కులు వెసులుబాటు మాత్రం ప్రతిపాదించారు. డి) ఈ విద్యా విధానం 'భారత జ్ఞాన వ్యవస్థ' పేరుతో కాషాయీకరణకు, చరిత్ర వక్రీకరణకు, కాలం చెల్లిన భావాల వ్యాప్తికి, చివరికి భూత వైద్యానికి ప్రాతిపదికలు ఏర్పాటు చేసింది. ఇ) ఎన్.ఇ.ఎ 2020 పాలక పార్టీ వ్యక్తులు వారికి ఎటువంటి విద్యా సంబంధమైన అర్హతలు లేకపోయినా ప్రొఫెసర్‌లు కావడానికి దారులు వేసింది. ఈ విషయానికి కూడా మనం జాతీయ విద్యావిధానం పత్రం చదవవలసిన అవసరం లేదు. యు.జి.సి సర్క్యులర్‌లోనే 'ఎటువంటి విద్యా సంబంధమైన అర్హతలు లేని వారికి' వారి 'ఇతర సమర్థతలను' దృష్టిలో ఉంచుకుని 'ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్'గా విశ్వవిద్యాలయాలు నియమించవచ్చని ప్రతిపాదించారు. విశ్వవిద్యాలయాల్లో పాలక పార్టీ వ్యక్తుల (ప్రస్తుతం బి.జె.పిబీ ఆర్.ఎస్.ఎస్) చొరబాటుకు ఇది రాజమార్గం. మరి ఇది ఒక్క తమిళనాడు సమస్య ఎలా అవుతుంది. ఈ సమస్యలతో పాటు భాషా విధానం కూడా ప్రధానంగా ఉంది. భాషా విధానం దీర్ఘకాలంగా మన దేశంలో ఒక సమస్యగా ఉంది. 'వైవిధ్యంలో ఐక్యత' అనే భావం ఔన్నత్యం చూడలేకపోవడం, ఏకత్వం ద్వారానే ఐక్యత సాధ్యమవుతుందని అనుకోవడం వల్ల సమస్య వస్తున్నది. దేశ ప్రజలందరూ హిందీ నేర్చుకుంటే దేశ ప్రజల ఐక్యత, ప్రాదేశిక సమగ్రత సాధ్యం అవుతాయనే భావన ఆనాటి కాంగ్రెస్‌లో కూడా ఉన్నది. కమ్యూనిస్టులు ఈ భావనకు గురి కాలేదు కాని, కొన్ని రకాల సోషలిస్టులు కూడా ఈ భావజాలానికి నీరు పోశారు. అనేక చర్చల తరువాత 'భారత రాజ్యాంగ పరిషత్' హిందీని అఖిల భారత అధికార భాషగా గుర్తించి, 1965 వరకు ఆంగ్లం కూడా అధికార భాషగా కొనసాగించవచ్చని పేర్కొంది. సహజంగానే 1965లో ఈ సమస్య మళ్లీ ముందుకొచ్చింది. తమిళనాడులో హిందీ వ్యతిరేక ఉద్యమం తీవ్రంగా పెరిగింది. ఇతర దక్షిణాది రాష్ట్రాల ప్రజలు కూడా గొంతు కలిపారు. కేంద్రం వెనక్కి తగ్గింది. అధికార భాష అనే సమస్యతో పాటు మరి రెండు సమస్యలున్నాయి ఒకటి బోధనా మాధ్యమం, రెండవది భాషల బోధన. బోధనా మాధ్యమం విషయానికి వస్తే కొఠారీ కమీషన్, '1986 నాటి జాతీయ విద్యా విధానం' మాతృభాషా మాధ్యమాన్నే

# దుష్టసంస్కృతిపై కొరడా!



'భావప్రకటన స్వేచ్ఛను అణచివేయడం ఒకటి కాదు... రెండు తప్పులతో సమానం. ఎందుకంటే అది చెప్పేవారి హక్కుతోపాటు వినేవారి హక్కునూ ఉల్లంఘిస్తుంది' అంటాడు అమెరికా సంఘ సంస్కర్త, పౌరహక్కుల నేత ఫ్రెడరిక్ డగ్లస్. ఈ రెండింతల తప్పు చేయటం మన ప్రభుత్వాలు దిన చర్యగా మార్చుకున్నాయి. ఈ నేపథ్యంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలక మైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం మొన్న శుక్రవారం తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణిచేస్తామనటం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్‌స్టాలో, ఎక్స్‌లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసుపెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్లా, పౌరుల హక్కులపట్లా వీసమెత్తు గౌరవం లేని అనైతిక పాలకులు ఇష్టా రాజ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టడం ఈమధ్య బాగా ముదిరింది. పాలకులు చెప్పిందే తడవుగా తప్పుడు కేసులు పెట్టే పోలీసులు కొందరైతే... వారి మెప్పు కోసం అనవసర ఉత్సాహాన్ని ప్రదర్శించే బాపతు మరికొందరు. ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఎక్కడ చూసినా ఇలాంటివారి హవా నడుస్తోంది. రాజ్యాంగాన్ని బేఖాతరు చేయటమంటే... దాని ప్రసక్తి లేకుండా పాలించాలనుకోవటమంటే హక్కులు లేని అధికారాన్ని చలాయించాలని చూడటమే. గుజరాత్ పోలీసులకు అభ్యంతరకరంగా అనిపించిన కవిత చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.అందులో ఒక మతాన్ని, వ్యవస్థనూ లేదా వ్యక్తిని కించపరిచింది లేదు. దేశద్రోహం పోకడలు రవ్వంతయినా లేవు. 'ఓ రక్త పిపాసులారా వినండి...' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటివారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటామంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ... వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం దాదాపు ఇదే స్వరంతో పోలీసులను తప్పు బట్టింది. రహదారుల బాగుకు నిధుల కోసం ఊరూరా టోల్‌గేట్లు పెడతామని ముఖ్యమంత్రి చంద్ర బాబు చేసిన ప్రకటనపై వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా రూపకం తయారుచేయడాన్ని నేరంగా పరిగ ణిస్తూ కేసు పెట్టడాన్ని నిలదీసింది. అవసరాన్నిబట్టి కేసులు పెట్టడం కాక, ఏదో ఒక కేసు పెట్టాలి, ఎవరో ఒకర్ని అరెస్టు చేయాలని చూడటం సరికాదని హెచ్చరించింది. ఇదొక్కటే కాదు... ఇలాంటి కేసులు కూటమి ప్రభుత్వం లెక్కకు మిక్కిలి బనాయిస్తోంది. ఈమధ్యకాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులనూ, కార్యకర్తలనూ అరెస్టు చేయని రోజంటూ లేదు. ఎప్పుడో మూడు నాలుగేళ్లక్రితం సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఏదో పోస్టు కారణంగా ఇప్పుడు మనోవ్యాధి పట్టుకుందని కూటమి లోని మూడు పార్టీల నాయకులూ పోలీస్‌స్టేషన్లకు పోతున్నారు. అధికారంలో ఊరేగుతున్నవాళ్లు ఫిర్యాదు చేసినంతమాత్రాన కేసులు పెట్టడం సబబా అన్న విచక్షణ కూడా పోలీసులకు ఉండటం లేదు. అధికారపక్షం కేసులు పెట్టడంలోని ఉద్దేశం, దాన్నుంచి ఆశిస్తున్న ప్రయోజనం వారికి తెలియందేమీ కాదు. అయినా ఈ నాటకం యథావిధిగా సాగిపోతోంది. అసమ్మతి గొంతు నొక్కడానికి నిరంతరం ప్రయత్నిస్తూనేవున్నారు. 'ఒక చిన్న కవిత వల్లనో, ఒక స్టాండప్ కామెడీ వల్లనో సమాజంలో భిన్న వర్గాల మధ్య విద్వేషాలు రగులుతాయని ఎలా అనుకుంటున్నారు...మన రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలు అంత బలహీనమైనవనుకుంటున్నారా?' అని సుప్రీంకోర్టు ధర్మాసనం గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ఇదే మాదిరి సంస్కృతిని అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వాలకూ ఈ ప్రశ్న చెంపపెట్టు. నిరంతరం అభద్రతాభావంతో బతు కీడ్చే వ్యక్తులనూ లేదా విమర్శ వల్ల తమ అధికారానికీ, పదవికీ ముప్పుకలుగుతుందనుకునే వారినీ ప్రమాణంగా తీసుకుని దేనిపైనా నిర్ణయానికి రావొద్దని ధర్మాసనం పోలీసులకు హితవు చెప్పింది. కింది స్థాయి కోర్టులు సక్రమంగా వ్యవహరించలేదని గమనించినప్పుడు దాన్ని సరిదిద్దాల్సిన హైకోర్టులు సైతం అదే బాటలో పోతుండటాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. రాజ్యాంగ ఆదర్శాలను ప్రభుత్వాలు అణిచివేయకుండా చూడటం రాజ్యాంగ న్యాయస్థానాలుగా హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టు కర్తవ్యం. కానీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ కేసులో గుజరాత్ హైకోర్టు ఆ విషయంలో పూర్తిగా విఫలమైందన్నది సుప్రీం అభిప్రాయం. ఈమాదిరి కేసుల విషయంలో పోలీసులు ఎలా వ్యవహరించాలో ఈ సందర్భంగా ధర్మాసనం సూచించింది. ఫిర్యాదు అందిందే తడవుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కాక, ముందు పోలీసు అధికారి ప్రాథమిక విచారణ జరపాలని ఆదేశించింది. సరైందను కుంటేనే కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఫిర్యాదీదారుకు ఆ సంగతి చెప్పాలని తెలిపింది. సుప్రీంకోర్టు తాజా తీర్పయినా అకారణంగా, అన్యాయంగా కేసులు బనాయించే పాలకుల దుష్ట సంస్కృతికి కళ్లెం వేయగలిగితే ప్రజాస్వామ్యం సురక్షితంగా మనుగడ సాగించగలుగుతుంది.

# సెమికాన్ ఇండియా... అవకాశాల అక్షయపాత్ర



మనం వాడే ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో చాలావరకు ఇతర దేశాల్లో తయారైనవే. భవిష్యత్తు డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతికంగా స్వయంసమృద్ధి సాధించాలన్నది భారత్ లక్ష్యం. ఇందుకోసం పలు శాస్త్ర, సాంకేతిక మిషన్లను ప్రారంభించింది. వాటిలో అత్యంత కీలకమైనది 'భారత సెమీకండక్టర్ మిషన్'. టెక్నాలజీలో స్వావలంబన సాధించే దిశగా ఇదొక మైలురాయి. మనం వాడే ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో చాలావరకు ఇతర దేశాల్లో తయారైనవే. భవిష్యత్తు డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతికంగా స్వయంసమృద్ధి సాధించాలన్నది భారత్ లక్ష్యం. ఇందుకోసం పలు శాస్త్ర, సాంకేతిక మిషన్లను ప్రారంభించింది. వాటిలో అత్యంత కీలకమైనది 'భారత సెమీకండక్టర్ మిషన్'. టెక్నాలజీలో స్వావలంబన సాధించే దిశగా ఇదొక మైలురాయి. రోజువారీ జీవితంలో వాడే మొబైల్ ఫోన్లు, లాప్‌టాప్‌లు, ఎల్ఈడీ టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు- ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీకండక్టర్ టెక్నాలజీయే కీలకం. సిలికాన్, జర్మేనియం, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీకండక్టర్‌లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్‌ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పనిచేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీకండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), 5జీ కమ్యూనికేషన్, నానో టెక్నాలజీ, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది. ఇండియా ఈ రంగంలో స్వయంసమృద్ధిని సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.

ఎందుకు వెనకబడ్డాం?

తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికా లాంటి దేశాలు చాలా ఏళ్ల క్రితమే సెమీకండక్టర్ తయారీలో నైపుణ్యాన్ని సాధించాయి. ప్రపంచ మార్కెట్‌ను తమ గుప్పిట్లోకి తీసుకున్నాయి. వాటి విజయం వెనక ప్రభుత్వం నుంచి భారీ పెట్టుబడులు, పరిశోధనలకు మద్దతు, పరిశ్రమలతో విద్యాసంస్థల భాగస్వామ్యం, కొత్త టెక్నాలజీలపై నిరంతర నిఘా వంటివి కీలకంగా పనిచేశాయి. భారత్ 1980 దశకంలో కొన్ని ప్రయత్నాలు చేసింది. తగినంత ప్రోత్సాహం లేకపోవడం, భారీ వ్యయాలు, ప్రైవేట్ కంపెనీల రాక ఆలస్యం వంటి కారణాలతో పురోగతి సాధించలేదు. టీవీలు, మొబైళ్ల నుంచి రాకెట్ల వరకూ కావాల్సిన మైక్రోచిప్స్ అన్నీ విదేశాల నుంచి కొనాల్సి వస్తోంది. భవిష్యత్తులో విదేశీ సంస్థలు, ప్రభుత్వాలు మన దిగుమతులపై నిషేధం విధిస్తే కొన్ని దశాబ్దాలపాటు మనకు సాంకేతిక ప్రగతే ఉండదు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రం 'భారత సెమీకండక్టర్ మిషన్'ను తీసుకొచ్చింది. ఇది పరిశ్రమల ఏర్పాటుతోపాటు నిపుణులకు శిక్షణ, పరిశోధనలపై దృష్టి పెట్టే సమగ్ర ప్రణాళిక.

ఎలా మొదలు పెట్టారు?

ఇండియా ఏటా లక్షల కోట్ల రూపాయల విలువచేసే సెమీకండక్టర్లను దిగుమతి చేసుకుంటోంది. దీన్ని గణనీయంగా తగ్గించేందుకు, రూ.76వేల కోట్లతో 'సెమికాన్ ఇండియా' పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీనికింద చిప్ తయారీ ప్లాంట్లు, పరిశోధనా వసతులు వంటివి అభివృద్ధి చేయడానికి పెద్దయెత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. ప్రభుత్వ నిధులతో తయారీ ప్లాంట్లకు మద్దతుగా శిక్షణా కేంద్రాలు, పాఠ్యాంశాల్లో మార్పులపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఉద్యోగ మార్కెట్ పరిస్థితేంటి?

భారత సెమీకండక్టర్ డిజైన్ రంగంలో 1.25 లక్షల మంది ఇంజినీర్లు పనిచేస్తున్నారు. ఈ పరిశ్రమలో స్వయంసమృద్ధిని సాధిస్తే, ఉద్యోగ అవకాశాలు ఇంకా భారీగా వస్తాయి. మన దేశంలో సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే, ప్రస్తుత విద్యా వ్యవస్థలో మార్పులు చేయడం అవసరం. ప్రస్తుతం, మనదేశంలో ఇంజినీరింగ్ విద్యార్థుల్లో సగం మందికే సరైన శిక్షణ ఉంది. దీన్ని మెరుగుపరచేందుకు, భారత ప్రభుత్వం 'చిప్స్ టు స్టార్టప్స్ (సి2ఎస్)' ప్రోగ్రామ్‌ను ప్రారంభించి, దాదాపు 85వేల మంది ఇంజినీర్లకు ప్రత్యేక శిక్షణను అందిస్తోంది. ఐఐటీలు, ఎన్ఐటీలు, ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలు కొత్త వీఎల్ఎస్ఐ డిజైన్, నానోఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ తయారీ కోర్సులను అందుబాటులోకి తెస్తున్నాయి. ఏఎండీ, ఇంటెల్, క్వాల్కమ్ తదితర గ్లోబల్ కంపెనీలు భారత విద్యాసంస్థలతో కలిసి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించాయి.

ప్రధాన సవాళ్లేంటి?

దేశీయ సెమీకండక్టర్ రంగం పూర్తిస్థాయిలో పురోగమించాలంటే, ప్రభుత్వ ప్రోత్సాహం, పరిశ్రమల పెట్టుబడులు, విద్యా సంస్థల పాత్ర, నిపుణ మానవ వనరుల సమాహారంగా సమన్వయంతో కృషి చేయాలి. ఇది అధునాతన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సంక్లిష్ట ప్రక్రియ. దేశంలో పూర్తిగా అభివృద్ధి చెందిన సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ లేదు. టెక్నాలజీ వేగంగా మారిపోతుండటం వల్ల భారీ పెట్టుబడులు పెట్టే కంపెనీలకు రిస్క్ అధికం. ఈ రంగానికి అవసరమైన ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ప్రస్తుతం మన విద్యావ్యవస్థ కంప్యూటర్ సైన్స్, ఐటీ కోర్సులపైనే దృష్టి పెడుతోంది. సెమీకండక్టర్ రంగానికి అవసరమయ్యే నానో సైన్స్, మెటీరియల్స్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాబ్రికేషన్ లాంటి విభాగాల్లో నిపుణులైన విద్యార్థులను తీర్చిదిద్దాల్సి ఉంది. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులకు అవకాశం కల్పించాలి. ఇవన్నీ సాకారమైతే, భారత సెమీకండక్టర్ రంగం స్వయంసమృద్ధి సాధించగలదు.

రాణించాలంటే ఏం చదవాలి?

సెమీకండక్టర్ రంగంలో ఇంజినీరింగ్, ఫిజిక్స్, కెమికల్ సైన్స్, మెటీరియల్స్ సైన్స్, నానో టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో చదువుకున్న వారికి అనేక అవకాశాలున్నాయి. చిప్ డిజైన్ ఇంజినీర్లు, ఫ్యాబ్రికేషన్ టెక్నీషియన్లు, మెటీరియల్స్ సైంటిస్టులు, ప్యాకేజింగ్ స్పెషలిస్టులకు... ప్రాసెస్, క్వాలిటీ కంట్రోల్, టెస్టింగ్ నిపుణులకు డిమాండ్ అధికంగా ఉంటుంది. రీసెర్చ్ ల్యాబ్స్, డిఫెన్స్ ప్రాజెక్టులు, డీఆర్‌డీవో, ఇస్రో వంటి సంస్థలతో పాటు ఫ్యాబ్రికేషన్ యూనిట్లు వంటివి లక్షల మంది యువతకు ఉపాధి కల్పించనున్నాయి. బీఈ, బీటెక్ చదివిన వారితో పాటు డిప్లొమా, ఐటీఐ చేసినవారికీ తగిన శిక్షణతో ఉద్యోగ అవకాశాలు సిద్ధంగా ఉంటాయి. పేటెంట్లు, ఆవిష్కరణల కోసం కృషిచేసే పరిశోధక విద్యార్థులు ఈ రంగంలో గొప్పగా రాణించవచ్చు

# గ్రహాంతర యాత్రలకు చలో చలో!



దినదినాభివృద్ధి సాధించాలనే తపనతో భూమిలోని ఖనిజ, శిలాజ ఇంధన నిక్షేపాలను మనిషి తెగ తవ్వేస్తున్నాడు. ఫలితంగా కర్బన ఉద్గారాలు పెరిగి భూవాతావరణం వేడెక్కిపోతోంది. వాయు, నీటి కాలుష్యం అధికమవుతోంది. త్వరలోనే మానవ అవసరాలకు కావాల్సిన ఆహారం, ఇంధనం, ఖనిజాలు భూమిపై లభ్యంకాని పరిస్థితి ఏర్పడుతుంది. దినదినాభివృద్ధి సాధించాలనే తపనతో భూమిలోని ఖనిజ, శిలాజ ఇంధన నిక్షేపాలను మనిషి తెగ తవ్వేస్తున్నాడు. ఫలితంగా కర్బన ఉద్గారాలు పెరిగి భూవాతావరణం వేడెక్కిపోతోంది. వాయు, నీటి కాలుష్యం అధికమవుతోంది. త్వరలోనే మానవ అవసరాలకు కావాల్సిన ఆహారం, ఇంధనం, ఖనిజాలు భూమిపై లభ్యంకాని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని చంద్రుడు, కుజ గ్రహాలపై మానవ ఆవాసాలను ఏర్పాటు చేయాలని, గ్రహ శకలాల నుంచి వనరులను తవ్వితెచ్చుకోవాలని పలు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అంతరిక్షంలో మానవ నివాస కేంద్రాలు, ప్రయోగశాలలు, కర్మాగారాలు ఏర్పాటు చేయాల్సిన రోజు దగ్గరికొచ్చేస్తోంది. ఇందుకు తొలి అడుగుగా భూ కక్ష్యలో రెండు అంతరిక్ష కేంద్రాలు వెలిశాయి. అమెరికా, రష్యాల సహకారంతో 2000 సంవత్సరం నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్), 2022 నుంచి చైనా టియాన్ గాంగ్ అంతరిక్ష కేంద్రం పరిశోధనలు, ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. ఈ మేరకు చంద్రుడు, కుజ గ్రహాలపై మానవ ఆవాసాలను సృష్టించాలని అమెరికా, రష్యా, చైనాలతోపాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) కూడా లక్ష్యంగా పెట్టుకుంది. మరో వందేళ్లలో కుజగ్రహంపై కాలనీ నిర్మించాలని యూఏఈ సంకల్పించింది. చంద్రుడిపై అంతర్జాతీయ సైన్స్ కేంద్ర నిర్మాణానికి రష్యా, చైనాలు ఒప్పందం కుదుర్చుకోగా, అమెరికా చంద్రుడిపైకి మళ్లీ వ్యోమగాములను పంపడానికి ఆర్టెమిస్ ప్రాజెక్ట్ చేపట్టింది. ఎలాన్ మస్క్ తన స్పేస్‌ఎక్స్ రాకెట్ సాయంతో చంద్ర, కుజ గ్రహాలకు మనుషులను పంపి శాశ్వత నివాసం ఏర్పాటు చేయాలని కలగంటున్నారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్‌కు చెందిన బ్లూ ఆరిజిన్ కంపెనీ కూడా చంద్రుడిపై దృష్టి కేంద్రీకరించింది.

పోటీకి ఇండియా సంసిద్ధత

అంతరిక్ష పోటీలో క్రియాశీలకంగా పాల్గొనడానికి భారతదేశమూ సిద్ధమైంది. 2026కల్లా గగన్‌యాన్ మిషన్ కింద భారతీయులను భూకక్ష్యలోకి పంపాలని సన్నాహాలు చేస్తోంది. భూమి ఉపరితలానికి 400 కిలోమీటర్ల ఎత్తున కక్ష్యలో ఏడు రోజులపాటు ముగ్గురు వ్యోమగాములను పయనింపజేయదలచింది. 2035కల్లా ఐఎస్ఎస్ తరహాలో భారత అంతరిక్ష స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని, 2040కల్లా భారతీయ వ్యోమగామిని చంద్రుడిపై దింపాలని కంకణం కట్టుకుంది. ఈ ప్రయోగాలన్నీ అంతిమంగా చంద్ర, కుజ తదితర గ్రహాలలో మానవ కాలనీలు, కర్మాగారాల నిర్మాణానికి దారితీస్తాయి. భూమి మీదనే గ్రహాంతర వాతావరణాన్ని పోలిన పరిస్థితులతో ఇప్పటికే కొన్ని దేశాలు, సంస్థలు ప్రయోగశాలలను ఏర్పాటు చేశాయి. తాజాగా భారత్ కూడా బరిలో దిగింది. చంద్ర, కుజ గ్రహాలను పోలిన పరిస్థితులు లద్దాఖ్‌లో ఉండటంతో అక్కడ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఎనలాగ్ స్పేస్ మిషన్ పేరిట ప్రయోగాలు చేపట్టింది. లద్దాఖ్‌లో లామాయురు (చంద్ర భూమి) అనే ప్రాంతం కూడా ఉండటం విశేషం. లద్దాఖ్‌లో ఉష్ణోగ్రత 15 డిగ్రీల నుంచి మైనస్ 10 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంది. ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 3500 మీటర్ల ఎత్తులో ఉంది. సముద్ర మట్టం దగ్గర గాలిలో ఉండే ఆక్సిజన్‌లో 40శాతమే లద్దాఖ్‌లో లభ్యమవుతుంది. దాంతో అక్కడ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో), ఐఐటీ-బాంబే, లద్దాఖ్ విశ్వవిద్యాలయాల సారథ్యంలో గుజరాత్‌కు చెందిన ఆకా స్పేస్ స్టూడియో ఒక ప్రయోగశాలను నిర్మించింది. దీనికి లద్దాఖ్ ఎనలాగ్ స్పేస్ హ్యాబిటాట్(లాష్)గా నామకరణం చేశారు.

అంతరిక్ష ఆవాసంపై దృష్టి...

ఆకా స్పేస్ స్టూడియో సంస్థాపకురాలు ఆస్తా కచా ఝులా భారత అంతరిక్ష కేంద్ర నిర్మాణానికి సైతం డిజైన్లు ప్రతిపాదించారు. ఆమె కంపెనీ లద్దాఖ్‌లో ఒక్క రోజులోనే 'లాష్'ను కూర్పు చేసింది. అందులో ఒక పడక, చిన్న ప్రయోగశాల, నిత్యావసరాలు, ఎమర్జెన్సీ సాధనాల నిల్వ వసతి, ఆహార పదార్థాలను వేడి చేసుకోవడానికి వంటగది, మరుగుదొడ్డి ఉన్నాయి. 'లాష్'లో ఒక వ్యోమగామి మూడు వారాలు నివాసమున్నారు. టెఫ్లాన్ వస్త్రంతో నిర్మించిన 'లాష్'లో సౌర శక్తితోపాటు సాధారణ ఇంధనాన్నీ అందుబాటులో ఉంచారు. పాలకూర, బచ్చలి సాగు ఏర్పాట్లూ ఉన్నాయి. సుత్తి, ఇతర పరికరాల తయారీకి త్రీడీ ప్రింటర్ అందుబాటులో ఉంది. వ్యర్థాల శుద్ధితో పాటు తాగునీరు, ఆక్సిజన్ ఉత్పత్తికి అందులో తగిన ఏర్పాట్లు చేశారు. తోడుగా సర్కాడియన్ దీపాల అమరిక కూడా ఉంది. భూమిపై మానవుడు రోజులో ఒక సూర్యోదయం, ఒక సూర్యాస్తమయాన్నీ చూస్తే, అంతరిక్షంలో భూభ్రమణానికి 90 నిమిషాలే పడుతుంది. కాబట్టి 16 సూర్యోదయాలు, 16 సూర్యాస్తమయాలను చూస్తాడు. దీనివల్ల నిద్ర, గ్రహణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. సర్కాడియన్ లైటింగ్ వ్యవస్థతో ఈ సమస్య దూరమై గ్రహాంతర నివాసంపై దృష్టి కేంద్రీకరించడానికి మానసిక ఏకాగ్రత, శారీరక శక్తి సమకూరతాయి. మొత్తంమీద భారతీయులు ఇతర గ్రహాలపైకి అడుగుపెట్టే సమయం ఆసన్నమవుతోంది.

కైజర్ అడపా కిక్కిరుస్తున్న నగరాలు

ప్రపంచవ్యాప్తంగా నగరాలు ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రాలవుతున్నాయి. కొత్త ఉపాధి అవకాశాలు వాటిలోనే అందివస్తున్నాయి. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి సన్నగిల్లుతోంది. వీటన్నింటి మూలంగా నగరాలకు వలసలు పోటెత్తుతున్నాయి. అందుకు అనుగుణంగా చాలా చోట్ల మౌలికవసతులు లేకపోవడంతో నగరజీవనం దుర్భరమవుతోంది. 1950లో ఢిల్లీ జనాభా 13.7 లక్షలుంటే, 2024 నాటికి అది మూడు కోట్లకు మించిపోయినట్లు అంచనా. అదే కాలానికి ముంబయి జనాభా 30.9 లక్షల నుంచి దాదాపు రెండు కోట్లకు పెరిగినట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పారిస్ జనాభా ఏడున్నర దశాబ్దాల్లో 62.8 లక్షల నుంచి 1.13 కోట్లకు, టోక్యో జనరాశి 1.12 కోట్ల నుంచి 3.70 కోట్లకు, ఢాకా జనాభా 3.35 లక్షల నుంచి 2.46 కోట్లకు, న్యూయార్క్ జనసంఖ్య 1.23 కోట్ల నుంచి 1.91 కోట్లకు ఎగబాకింది.

## దేవనకొండ మండలని రబీ సీజన్ నూ కరవు మండలంగా ప్రకటించాలి.

డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతికుమార్



కర్నూలు : కర్నూలు జిల్లా వ్యసాయ అధికారి జేడీ వరలక్ష్మి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . కర్నూలు జిల్లాలో అత్యంత వెనకబడిన మండలం దేవనకొండ ఈ మండలంలో రైతులు రబీ పంటకు శనగ,వేరుశనగ,జొన్న మిరప పంట సాగు చేస్తున్నారు తక్కువ వర్షాభావ పరిస్థితుల్లో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయింది అదేవిధంగా బోరు బావుల ద్వారా వేరుశనగ పంట సాగు పెద్ద సంఖ్యలో దాదాపు 4098 ఎకరాలలో శనగ పంట1200 ఎకరాలలో అలాగే జొన్న1650 ఎకరాలలో సాగు చేశారు పంట పూర్తిగా దెబ్బ తిన్నది దానిద్వారా రైతులు చాలా నష్టపోయారు తమరు మరోసారి పునఃపరిశీలన చేసి దేవనకొండ మండలం రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు సహాయం అందించాలని కోరడం జరిగింది .

## రంగం రాజేష్‌కు “కళారత్న” పురస్కారం - రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు




కర్నూలు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రముఖ జానపద కళాకారుడు రంగం రాజేష్ ని “కళారత్న” పురస్కారం ద్వారా సత్కరించినందుకు రంగం రాష్ట్ర అధ్యక్షుడు అనంత కరుణాకర్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కారం కళారంగంలో విశేష కృషి చేసిన వారికి ప్రభుత్వం అందించే గౌరవప్రదమైన గుర్తింపు. రంగం రాజేష్ తన తండ్రి మరియదాసు నుండి పాటలను వారసత్వంగా అందుకొని, కళా ప్రపంచంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ, భాషా సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశేష కృషి చేశారు. సమాజానికి అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తూ, యువతకు సామాజిక బాధ్యతలను గుర్తుచేస్తూ, అంతరించిపోతున్న జానపద కళారూపాలను ప్రోత్సహిస్తూ అనేక కళాకారులను తీర్చి దిద్దారు. ఆయన రచించిన వందలాది పాటలు, ఆలపించిన వేల పాటలు లక్షలాది మంది హృదయాలలో చెరగని ముద్ర వేశాయి. 1998 నుంచి తన కళా ప్రస్థానం కొనసాగిస్తూ, పాట, మాట, ఆటలను ఆయుధాలుగా చేసుకుని తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకున్న రాజేష్, తన సరళతను, అంకితభావాన్ని కొనసాగిస్తూ సామాన్య కళాకారుడిగానే కొనసాగుతున్నారు. ఆయన కేవలం పాటలు పాడడమే కాకుండా వాటి వెనుక దాగి ఉన్న సామాజిక సందేశాలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నారు. యువతను ప్రేరేపించే విధంగా, భవిష్యత్ తరాలకు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణను స్ఫూర్తిదాయకంగా బోధిస్తున్నారు. రాజేష్ విశేష కృషిని గుర్తించిన భాషా సంస్కృతిక శాఖ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కు రంగం రాష్ట్ర కళాకారుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ పురస్కారం రాజేష్ కళా ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రేరణ కలిగిస్తుందని నమ్ముతున్నాం. భవిష్యత్తులో మరిన్ని కళా కార్యక్రమాల ద్వారా సమాజానికి తన సేవలు అందించాలని కోరారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

పీలేరు : పీలేరు జూనియర్ కళాశాలలో1975 సం:లో10 వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు.10 చదివి50 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీహియర్ గా(1975-2025) భావించి పూర్వ విద్యార్థులందరూ బుధవారం పీలేరు తిరుపతి రోడ్డులోని హెరిటేజ్ పక్కన ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో సమావేశంఏర్పాటు చేశామని నిర్వాహకులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డా రామచంద్ర, తెలియజేశారు. ఈ సమావేశానికి మైసూరు, బెంగుళూరు, హైదరాబాద్ తిరుపతి, పుంగనూరు, చిత్తూరు, పీలేరు వివిధ రంగాలలో స్థిరపడిన 1975 సంవత్సరం బ్యాచ్ హాజరవుతారని తెలిపారు.

## మహానంది పుణ్యక్షేత్రం నందు టెండర్ షాపులను ప్రారంభించుట.





మహానంది : శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలంలోమహానందిశ్వరస్వామి దేవస్థానం నందు టెండర్ షాపులను ప్రారంభించిన కే సి కెనాల్ ప్రాజెక్ట్ ఛైర్మె న్ శ్రీ బన్నూరు రామలింగ రెడ్డి ఎంపీపీ బుడ్డా రెడ్డి యశస్విని మహానంది పుణ్యక్షేత్రంలో టెండర్ల ద్వారా టెంకాయలు అమ్ముకొనుటకు మరియు సెల్ ఫోన్, లగేజి భద్ర పరచుటకు లైసెన్స్ పొందిన వాటిని ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఈవో ఎన్ శ్రీనివాస రెడ్డి, మండల టిడిపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘణంగా సోమిశెట్టి జన్మదిన వేడుకలు



కర్నూలు : కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్ ముఖ్య అతిధిగా హాజరు కావడమైనది. ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు కేక్ ను కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారికి అందజేయడమైనది. కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు శ్రీయుతులు నాగరాజు యాదవ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్ అబ్బాస్, స్వామి రెడ్డి పరమేష్, సోమిశెట్టి నవీన్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి, పేరపోగు రాజు, నంది మధు, మహేష్ గౌడ్, బొగ్గుల బజారన్న, మల్లెల పుల్లా రెడ్డి, బేతం క్రిష్ణుడు, పుల్లయ్య, అఖిల్, ఉమర్ బాష, ప్రవీన్, ప్రకాష్, లక్ష్మి దేవి మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెనడా - ఒంటారియో తెలుగు ఫౌండేషన్ టొరంటో లో ఘనంగా ఉగాది వేడుకలు.







కెనడా: :కెనడా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యం లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు టొరంటో లోని జేసీఆర్ ఆడిటోరియం అజాక్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు వెయ్యికి పైగా తెలుగు కమ్యూనిటీ బంధుమిత్ర పరివారం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉగాది వేడుకలు సమన్వయకర్తలు ప్రవీణ్ నీల, చంద్ర చల్లా ముఖ్య వ్యాఖ్యాతలుగా ప్రారంభించగా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మహిళా సమన్వయకర్తలు- వరలక్ష్మి గంధం, ఝాన్సీ బదాపురి, గీత రెడ్డిచెర్ల, శ్రీదేవి నీల, శిరీష ఘట్టి, లావణ్య ఆలూరి, ఆకర్ష కస్తూరి జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అనంతరం కిషోర్ శర్మ గారిచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రీజినల్ కౌన్సిల్ ఫర్ విట్బీ - స్టీవ్ యమాడ మరియు మలీహా షాహిద్ హాజరయ్యారు. ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రత్యేక సందేశంతో తెలుగు ప్రజలందరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ. ఒంటారియో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేస్తున్న సంస్థని కొనియాడారు. భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ను భవిష్యత్ తరాలకు అందించాలనే ఆశయంతో ప్రవీణ్ నీల రచనా దర్శకత్వంలో, ప్రసాద్ ఘట్టి సాంకేతిక నైపుణ్యం తో పిల్లలందరూ ప్రదర్శించిన “భక్త ప్రహ్లాద” పౌరాణిక దృశ్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఈ వేడుకల నిర్వహణకు చేయూతసాయం సమకూర్చిన - గెట్ హెూమ్ రియాల్టీ (రఘు జూలూరి, రమేష్ గొల్లు, ఆనంద్ పేరిచర్ల), రామ్ జిన్నాల, సుష్మ వరదరాజన్, కల్పేష్ పటేల్, కృష్ణ కుమారి కోటేరు, జోయెల్ ప్రకాష్, పుష్పిందర్ గిల్, చంద్ర యార్లగడ్డ, రవికిరణ్ ఇప్పిలి, శాయంతన్ మహేషన్, డా” సౌజన్య కాసుల, మురళి కృష్ణ రాతేపల్లి, అబ్దేల్ బెనుటాఫ్, భరత్ కుమార్ సత్తి, తెలుగు ఫుడ్స్, హైదరాబాద్ హౌస్, మధురం, ఇంద్రప్రస్థ రెస్టారెంట్, రేడియో భాగస్వామి-మార్నింగ్ రాగ సభ్యులు సంకీర్తన, షాజన్ లను ఓటిఎఫ్ సమన్వయకర్తలు కలిసి శాలువాలతో సత్కరించి ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మొమెంటోలను బహుకరించారు. ఈ వేడుకల సందర్భంగా స్థానిక వర్తకులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన విక్రేత కేంద్రాలు కూడా ప్రేక్షకులను ఆకర్షించాయి. ఉగాది ఉత్సవాలను సాంస్కృతిక కార్యక్రమ సమన్వయకర్తలు ప్రవీణ్, వరలక్ష్మి, ఝాన్సీ ల సహకారంతో చంద్ర చల్లా మరియు దినేష్ అయిదు గంటల పాటు వ్యాఖ్యానం చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో కెనడా - ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు శ్రీని ఇజ్జాడ, ప్రసాద్ ఘట్టి, చంద్ర చల్లా, దీప-నవీన్ సూదిరెడ్డి, మురళి రెడ్డిచెర్ల, వరలక్ష్మి గంధం, మంజూష చేబ్రోలు, భరత్ వేంకటాద్రి, ఝాన్సీ బదాపురి, మహీధర్ ఆలూరి, కళ్యాణ్ కస్తూరి, ప్రవీణ్ నీల మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. సమన్వయకర్తలు ప్రవీణ్, చంద్ర కృతజ్ఞతా వందన సమర్పణతో ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు, దాతలకు, భాగస్వామ్యులకు మరియు ఆదరిస్తున్న వారందరికీ ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే ఎంతో విలువైన సమయాన్ని కేటాయించి ఈ స్వచ్ఛంద సంస్థ అభివృద్ధి కి సహకరించిన వాలంటీర్లు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఉగాది వేడుకలను ఘనంగా ముగించారు. ప్రవీణ్ నీల గారు మాట్లాడుతూ టొరంటో లో చలి వాతావరణం లో కూడా వెయ్యికి పైగా తెలుగు వారు పాల్గొనడం శ్లాఘనీయమే అన్నారు. అయిదుగంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఉచితంగా రుచికరమైన తెలుగింటి భోజనం, ఉగాది పచ్చడి, తినుబండారాలు, తేనీరు ఏర్పాటు చేయడం జరిగింది. ఏ దేశ మేగినా, ఎందుకాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపురా నీ జాతి నిండు గౌరవము అన్న

# కార్మికుల పిల్లల కోసం 'రాక్వర్త్' విద్యా భరోసా

- బాలికలు, పేద పిల్లలకు ప్రాధాన్యత
- ఈ ఏడాది 22 మంది విద్యార్థులకు 15 లక్షల ఫీజు చెల్లింపు




శ్రీసిటీ, : శ్రీసిటీలోని రాక్‌వర్త్ సిస్టమ్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, కంపెనీ కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను చాటుకుంటోంది. 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా ఫీజులు (పుస్తకాలు, వాహనం ఫీజుతో సహా) పూర్తిగా చెల్లిస్తూ పిల్లల చదువులను ప్రోత్సహిస్తోంది. పరిశ్రమలో దిగువస్థాయి ఉద్యోగులకు, వారి సీనియారిటీ ఆధారంగా ఎంపిక చేసి, వారి పిల్లలకు చేయూత ఇస్తున్నారు. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట గత నాలుగేండ్లుగా ఈ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. మంగళవారం కంపెనీ ఆర్థిక వార్షిక దినోత్సవ పూజ సందర్భంగా, లబ్ధిదారుల కుటుంబాలకు విద్యా సహాయక పత్రాలను శైలేష్ కుమార్ సింగ్ అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 22 మంది పిల్లలకు 15 లక్షల రూపాయలను నేరుగా ఆయా విద్యా సంస్థలకు చెల్లించేలా ఏర్పాట్లు చేశారు. కంపెనీ చొరవను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం రాక్‌వర్త్ నిబద్ధత నిజంగా అభినందనీయమని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీసిటీలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటివరకు 40 మంది పిల్లలకు 31 లక్షల రూపాయలు విద్యా పెట్టుబడి సాయాన్ని రాక్‌వర్త్ అందచేసింది. 2026 నాటికి 100 మంది పిల్లలకు ఈ సాయం పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2011లో శ్రీసిటీలో ఏర్పాటైన రాక్‌వర్త్ పరిశ్రమలో అధునాతన, అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు కలిగిన ఆఫీస్, ఎడ్యుకేషనల్, లేబొరేటరీ ఫర్నీచర్‌ను తయారు చేస్తారు. 2015లో %ు% ఫర్నీచర్ కేటగిరీలో మేక్ ఇన్ ఇండియా అవార్డ్‌ను కంపెనీ అందుకుంది. ఇందులో 400 మంది పనిచేస్తుండగా, వారిలో

# పాస్టర్ ప్రవీణ్ పగడాల గమనించని గమనాలు.

### - ఒక జీవితం, ఒక మరణం

### - జీవితము మార్గదర్శకుడు



కర్నూలు : పాస్టర్ ప్రవీణ్ పగడాల, తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ క్రైస్తవ మత గురువు, సద్గుణాలతో సమాజంలో అద్భుత సేవలు అందించిన వ్యక్తి. ఆయన చెల్లని జీవితం, చెల్లని విధానం, మతపరమైన గొప్ప సేవలు, ప్రతి ఒక్కరికి సందేశాల రూపంలో స్ఫూర్తినిచ్చాయి. ప్రవీణ్ చిన్ననాటి నుండి మతపరమైన దృఢ నమ్మకంతో పెరిగారు. ఆయనకు దైవ సేవకుడిగా మారాలని పుట్టకముందే భావన ఉండింది. జీవితంలోని ప్రతి దశలో, సమాజంలో దైవ సేవ, మానవతా సేవలు ఎలా చేయాలో తెలుసుకుంటూ, వారికి కావలసిన అర్థం, మార్గం ఇచ్చారు. ఆయన మంత్రప్రభావం, ఉపదేశం, వాగ్గొమ్మలతో ఎన్నో మనసులను గెలుచుకున్నాడు. అయితే, ఈ గమనించే జీవితం, అకస్మాత్తుగా అపరిచితమైన మరణంతో ముగిసింది. ప్రవీణ్ తన కృషి, సేవా మార్గంలో ఎన్నో అనుకూల ప్రతికూలతలను ఎదుర్కొన్నారు, కానీ చివరికి తన జీవితంలో చివరగా ఎదుర్కొన్నది, అనుమానాస్పద మరణం.

### అనుమానాస్పద మరణం: ఏమి జరిగిందో?

2025 మార్చి 24వ తేదీ, పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవితం నడుస్తున్న గొప్ప గమ్యం ఒక్కసారిగా అచూకి కాకుండా పోయింది. ఆయన హైదరాబాద్ నుండి బుల్లెట్ మోటార్ సైకిల్‌పై ప్రయాణం మొదలుపెట్టారు. మధ్యాహ్నం 1:29 గంటలకు చౌటుప్పల్ టోల్‌గేట్ దాటిన ఆయన, ఆపై విజయవాడలో మూడు గంటల పాటు గడిపారు. అయితే, ఆయన ప్రయాణం ఆ తర్వాత గల్లంతైనది. ప్రవీణ్ గారి జాడ కనబడలేదు. రాత్రి 11:40 గంటలకు, తూర్పు గోదావరి జిల్లా కొంతమూరు వద్ద ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆయన చేరుకున్నారు. అదే సమయంలో, 11:42 గంటలకు అనుమానాస్పద పరిస్థితుల్లో ఆయన ప్రమాదానికి గురయ్యారు. పోలీసులు మొదటిసారి గమనించినట్లు, ఆయన చుట్టూ పెద్ద ఎత్తున గాయాలు మరియు ముక్కలుగా శరీరం కనిపించింది. ఇది సరిగ్గా ప్రమాదం కావచ్చని అనుమానిస్తూ, రహస్యంగానే ఈ మరణం ఉండవచ్చు అని ఆశ వ్యక్తం చేస్తున్నారు.

### పోస్టుమార్టం నివేదిక: తప్పక తెలుసుకోవలసిన నిజాలు

పోస్టుమార్టం నివేదికలో తేలిన విషయాలు అనేక దుమారం రేపాయి. ప్రవీణ్ శరీరంపై కొన్ని విషాదమైన గాయాలు, ముఖ్యంగా చేతులు, ముఖంపై తీవ్ర గాయాలు కనిపించారు. ఇది కేవలం యాదృచ్ఛిక ప్రమాదమా లేక దీని వెనుక అనేక రహస్యాలు లీనమయ్యాయి అన్న అనుమానాలు పెరిగాయి. పోలీసులు కూడా ఈ దర్యాప్తులో అనేక కోణాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌లు, టోల్ గేట్ రికార్డులను పరిశీలించడం, ఇతర సాక్ష్యాలను గమనించడం వంటి చర్యలు తీసుకున్నారు.

### పోలీసు దర్యాప్తు: ఎన్ని ప్రశ్నలు, ఎన్ని సమాధానాలు?

ప్రవీణ్ గారి మరణంపై దర్యాప్తు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించినట్లు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులు, మొదటి దశలో, ఉక్కొత్తమైన అభిప్రాయాన్ని నిర్మించడానికి సీసీటీవీ ఫుటేజ్‌లు, సాంకేతిక ఆధారాలను పరిశీలించారు. ఇంతకు ముందే, పోలీసులు పాస్టర్ ప్రవీణ్ మృతికి సంబంధించి రెండు విభిన్న కోణాలను పరిశీలిస్తున్నారు. ఒకటి ఇది కేవలం ప్రమాదం కావచ్చు. రెండవది, ప్రవీణ్ మరణం అనుమానాస్పదంగా హత్యగా తేలవచ్చు.

### ప్రజా స్పందన: ఇబ్బంది మరియు సందేహం

ఈ మరణం సోషల్ మీడియాలో, ప్రఖ్యాత మత పెద్దల సమాజం, జనసాధారణం మన్ననలు పొంది విస్తృతంగా చర్చలకు దారితీసింది. క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్ ప్రవీణ్ గారి మరణాన్ని హత్యగా భావిస్తున్నారు, మరియు ఈ కేసు పై సమగ్ర దర్యాప్తు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నారు. సమాజంలో ఆయన విశ్వసనీయత, ఆశయాన్ని ప్రేమించే ప్రజలు ఈ మరణం తరువాత తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. బహుశా ఇది కూడా ప్రవీణ్ గారు చేస్తున్న మంచి పనులకు వ్యతిరేకమైన శక్తుల చేతిలో ఉంటుందని వారికి అనిపించవచ్చు.

### ప్రశ్నలు, సమాధానాలు: మరణం లేదా పథకం?

ప్రవీణ్ గారి మరణం కొంతవరకు ఒక పథకం ప్రకారం జరిగినట్లు అనేక వర్గాలు భావిస్తున్నాయి. ఇతరులకు యెర్రబడినట్లు, దివ్యమైన వ్యక్తిగా పిలవబడిన ఆయనకు పైగా మరణం ఎందుకు ఎదురైంది అనే ప్రశ్నలు ప్రజల మానసికతను వేధిస్తున్నాయి. ఇది అగాధమైన కేసు, ఏదైతే ప్రభుత్వం, పోలీసులు ఈ కేసు పై మరింత స్పష్టత ఇవ్వాలని అభ్యర్థించేందుకు మత పెద్దలు, ప్రజా నాయకులు సంఘటనను కోరుతున్నారు.

### ముగింపు: నిజం వెలుగులోకి రాగానే

ప్రవీణ్ గారి మరణం నిజమైన రహస్యంగా మిగిలి పోయింది. అధికారుల దర్యాప్తులో అసలు పరిస్థితి గురించి మరింత స్పష్టత వచ్చినప్పుడు, ప్రజల తీరును మరింత భయంకరంగా మార్చుతుంది. పాస్టర్ ప్రవీణ్ పగడాల గారి మరణం అంటే కేవలం మరణం కాదు, దాని వెనుక ఉన్న రహస్యం, సమాజానికి తెలియవలసిన విషయం అన్నట్లుగా ప్రజల మనసులో నిలిచిపోతుంది. ఈ మరణం, ద్వంద్వంగా జరిగి, నిజం ఒకసారి వెలుగులోకి వచ్చిన తర్వాత, ప్రజలందరికీ మళ్ళీ చిత్తశుద్ధి తీసుకుంటుందని ఆశిస్తూ, దేవుడి దీవెనతో సమాజం పునఃనిర్మాణం సాధించే దిశగా ప్రయాణించాలి.

## రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ కు జాతీయస్థాయి అవార్డు.



: ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పనిచేస్తున్న కుమారిభాయ్ కి హైదరాబాద్ చెందిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ సంస్థ అవార్డును అందించింది. ఆమె గ్రామీణ ప్రాంతాల్లో స్టాఫ్ నర్స్ గా పని చేస్తూనే, పలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని గుర్తించిన సమస్త సామాజిక సేవలు విభాగంలో జాతీయస్థాయి అవార్డుతో ఆమెను సత్కరించింది. హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ మందిరంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా ఆమెను సహచర సిబ్బంది అభినందించారు.

## డిపాల్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం.




ఆత్మకూరు : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణ పరిధిలోని డిపాల్ ప్రైమరీ పాఠశాలలోకిండర్ గార్డెన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే . సిస్టర్ నేమి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫాదర్ అజీస్ జార్ జో.




పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ అజీస్ జార్ జోకా.ఫాదర్ వినీత్. అదేవిధంగా సిస్టర్ నేమి .సిస్టర్ కవిత. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు .విద్యార్థినీలు .తల్లిదండ్రులు .పాల్గొన్నారు

## పెదకూరపాడులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆడిట్ డిపార్ట్మెంట్ స్టేట్ డైరెక్టర్ సుబ్బారావు




విజయవాడ : వేసవిలో పాదాచారులు, ప్రయాణికుల దాహార్తి తెచ్చేందుకే చలివేంద్రాలు పెదకూరపాడు, ఏప్రిల్ 1 వేసవిలో పాదాచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఆడిట్ డిపార్ట్మెంట్ స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట సుబ్బారావు అన్నారు.జన చైతన్య సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో సత్తనపల్లి నుండి అమరావతి వెళ్లే కాలచక్ర ఆర్ అండ్ బి రోడ్డు పక్కన ఏర్పాటుచేసిన ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రోజురోజుకు ఉష్ణోగ్రత పెరుగుతుందని నిత్యం ఈమార్గంలో వందలాదిమంది ద్విచక్ర వాహనాలతో పాటు వివిధ రకాల వాహనాలలో, రైతులు,కూలీలు,పాదాచారులు ప్రయాణిస్తూ ఉంటారని అలాంటివారి దాహార్తి తీర్చటానికి చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రముఖ ఆర్కిటెక్ తమ్మవరం గ్రామ మాజీ సర్పంచ్ తోట శ్రీనివాసరావు, బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావులు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, తాగునీటిని వృధా చేయవద్దని అన్నారు.ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవికాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి మినరల్ వాటర్ తో పాటు మజ్జిగ,నిమ్మరసం, ద్రాక్షారసం వారంలో రెండు రోజులు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు,కొర్రపాటి వెంకటేశ్వర్లు,నరసరావుపేట అమృతల్యాబ్ ప్రొప్రైటర్ చిరుమామిళ్ల రాఘవరావు,విప్పర్ల శ్రీనివాసరెడ్డి,జన చైతన్య సమితి ప్రతినిధులు షేక్ లియా ఖత్ ఆలీ,వెలితోటి అనిల్ కుమార్,దార ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోటను అభివృద్ధి పరచండి

కోట పైన నీళ్లు కరెంటు రహదారులు నిర్మించండి.

గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్ రెడ్డి.



గుత్తి : గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలోగుత్తి కోట దగ్గర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గెలిచిన ఎమ్మెల్యే ఎంపీ అత్యంత పురాతనమైన గుత్తి కోటను అభివృద్ధి పరచాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించాలని అన్నారు.అత్యంత పురాతనమైన అద్భుతమైన శిల్పకళా కోటగోడ పురాతనమైన దేవాలయాలు గుర్రపు ఏనుగు సాలాలను అభివృద్ధి పర్చాలన్నారు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరిస్తే టూరిజం అభివృద్ధి పెరుగుతుంది అన్నారు. గుత్తి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల మేర గుత్తి కోట ను సూచిస్తూ కోటపైన పురాతన కట్టడాల చరిత్రను వివరిస్తూ బోర్డులను గుత్తి కోట పైన నీళ్లు కోట వద్ద పార్కులు పడిపోయిన కట్టడాలను పునర్నిర్మితం చేసి హరిత హోటల్ ఏర్పాటు చెయ్యండి అన్నారు. కోటపైన రోప్ వే ఏర్పాటు కోసం ఇంతకముందే ప్రతిపాదనలు పంపారు కనుక వాటిని అమలు చేయమన్నారు .కోటపైన అనేక కట్టడాలు కూలిపోతున్నాయి వాటిని మరమ్మతులు చేసి పునర్నిర్మాణం చేయాలన్నారు.కోట వైభవాన్ని తెలుపుతూ చరిత్ర పుస్తకాల్లో చేర్చలన్నారు.ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కాశీ రావు సలహాదారుడు గురుశంకర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## చాబాలలో భూ రీసర్వే కార్యక్రమం



: వజ్రకరూరు మండలం చాబాలలో బుధవారం భూ రీసర్వే కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో దండోరా వేయించారు. మంగళవారం వీఆర్ సురేంద్ర మాట్లాడుతూ.. ఉదయం 11 గంటలకు గ్రామంలోని కోతమ్మ కట్ట వద్ద భూ రీసర్వే కార్యక్రమం పై గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## మరకట్టు గ్రామం లో ఉగాది వేడుకలు రోజున దళితులపై బోయలు దాడి

మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జై భీమ్ సాయిరామ్




ఆలూరు : ఆలూరు మండలం మరకట్టు గ్రామంలో ఉగాది వేడుకలలో ఉద్రిక్తత. మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం మాట్లాడుతూ మరకట్టు గ్రామంలో గత కొన్ని రోజులుగా దళితులపై దాడి చేయాలన్న ఉద్దేశపూర్వకంగానే కడగంటి మాల లక్ష్మి, భీమలింగ , కడగంటి లక్ష్మన్న మరియు మాల ఎల్లప్పలపై కావాలని ఉద్దేశపూర్వకంగానే దాడి చేయడం జరిగిందని సాయిరాం అన్నారు. దళితులపై దాడి చేయడం మంచి పద్ధతి కాదు. గ్రామాలలో అన్ని కులాలతో సత్సంబంధాలు కలిగిన మాలలు ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ ఉన్నారన్నారు. అలాంటి వారిపై దాడి చేయడం శోష నియమన్నారు. మాల దళితులపై దాడి చేసిన బోయవాల్మీకి సురేష్, బోయ శీను, బోయ పురుషోత్తం, బోయ బీరువాసు వీరిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేసి దళితులకు రక్షణ కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిరాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలూరు డివిజన్ నాయకులు వెంకట్ రాముడు, మల్లికార్జున, వన్నూరప్ప, మరకట్టు కృష్ణ, భీములింగ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పార్థసారథి సాధించినది శూన్యం



ఆదోని : ఆదోనిని కరువుమండలముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించటంలో ఎమ్మెల్యే పార్థసారధి విఫలం కావడం శోచనీయం. దీన్ని యమ్. హెచ్. పి. సమితి ఖండిస్తున్నది. అసెంబ్లీలో గంటలకొద్ది ప్రసంగించి ఎమ్మెల్యే పార్థసారథి సాధించినది శూన్యం అని తెలుస్తోంది. ఆదోని మండలంలో సరైన వర్షాలు, నీటి సదుపాయం లేక లక్షమందికి పైగా వలస వెళుతున్నా కూడా ఎమ్మెల్యే ఆదోని మండలాన్ని కరువుమండలముగా ప్రకటింపజేయక పోవటం ఎమ్మెల్యే వైఫల్యమే తప్ప మరోటి కాదు. ఆదోని డివిజన్ కు ఎల్.ఎల్.సి. ద్వారా వీలైనంత ఎక్కువ నీటిని కేటాయించి ఆదోని పల్లెల తాఖహగుసాగునీటి అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టాలని మైనార్టీ హక్కుల పరిరక్షిణ సమిత తరపున డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా ఆదోని ఒకప్పుడు పారిశ్రామికంగా ప్రసిద్ధి కాబట్టి ఆదోనిలో లభించే ముడిసరుకులు, మానవవనరుల ఆధారంగా ఆదోనిలో విరివిగా పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఎమ్మెల్యే గారు కూడా చిత్తశుద్ధితో ఆదోని అభివృద్ధి కోసం పనిచేయాలని ప్రచారం మానుకొని ఆదోని అభివృద్ధి కోసం నిజాయితీకి పని చేయాలని ఎం.హెచ్. పి.సమితి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. కార్యక్రమంలో ఎన్ హెచ్ పి సమితి రాష్ట్ర కార్యదర్శి మరియు సలహాదారు నరేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది.

- ఆదూరి విజయ్ కృష్ణ



ఆదోని : రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదోనిలో సైతం పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రతి వార్డులో బిజెపి నాయకులు సచివాలయ కార్యాలయ సిబ్బందితో సమన్వయంగా దగ్గరుండి సమీక్షించాలని బిజెపి శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి సూచించారన్నారు. ఈ నేపథ్యంలో 38వ వార్డు మరియు 39వ వార్డులలో బిజెపి నాయకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా చితికిల పడిన పేద ప్రజల జీవితాల్లో బ్రతుకులపై ఆశలు నింపి తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగల శక్తి సామర్థ్యాలను ఇస్తుందని తెలిపారు. అవ్వ తాతలు, వితంతువులు, దివ్యాంగులు తదితరుల కుటుంబ పోషణకు ఆసరాగా ఉంటుంది అన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి గతెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా కార్యదర్శి రమాకాంత్, బిజెపి నార్త్ మండల కార్యదర్శి చంద్ర, నాయకులు శ్రీకాంత్, తాయన్న, లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు పవన్ కుమార్, స్థానిక కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## 120 కేజీల ఇసుక బస్తా పందెం విజేత ఇర్రిపోతుల టైగర్ ఇర్రిపోతుల సుధాకర్...



నంద్యాల : ఉగాది పండగ సందర్భంగా సోమవారం సాయంత్రం కానాల గ్రామంలో ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవస్వామి ఆలయం దగ్గర 120 కేజీల ఇసుక బస్తా పందెం నిర్వహించడం జరిగింది గెలుపొందిన వారికి రెండు తులాల వెండి లేదా 1500 రూపాయలు డబ్బులు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని పందెం నిర్వాహకులు ఇర్రిపోతుల మార్కాపురం చెన్నయ్య ఇర్రిపోతుల చిన్న చెన్నప్ప తెలియజేశారు ఈ పోటీలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనడం జరిగింది 1వ నంబర్ అరదేశి బుజ్జి 2వ నంబర్ కొప్పుల కేశాలు 3వ నంబర్ ఇర్రిపోతుల సుధాకర్.. ఇందులో ఒకటో నెంబర్ వ్యక్తి ఎనిమిది రౌండ్లు పూర్తి చేయగా రెండవ నెంబర్ వ్యక్తి మూడు రౌండ్లు మూడవ నెంబర్ వ్యక్తి ఇర్రిపోతుల సుధాకర్ 12 రౌండ్లు పూర్తిచేసి విజేతగా నిలిచాడు గెలుపొందిన విజేతకు ఇర్రిపోతుల మార్కాపురం చెన్నయ్య ఇర్రిపోతుల చిన్న చెన్నప్ప గార్లు బహుమతిగా 1500 రూపాయలు ఇచ్చి విజేతగా నిలిచిన ఇర్రిపోతుల సుధాకర్ ను అభినందించారు

## కే వి బి పురం మండలంలో 98 శాతం ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ

పలు సచివాలయాల పరిధిలో ఎంపీడీవో రాధా రాణి పెన్షన్ పంపిణీ





: కెవిబి పురం 2025 ఏప్రిల్ ఒకటవ తేదీ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కెవిబిపురం మండలంలో ఎంపీడీవో రాధా రాణి నేతృత్వంలో సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం ఏడు గంటల నుంచి పెన్షన్ పంపిణీ నిర్వహించారు.



15000 మరియు 6000 మరియు 4000 పెన్షన్లను ఎంపీడీవో రాధా రాణి ఆదేశాల మేరకు సెక్రటేరియట్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సంబంధించి 19 సెక్రటేరియట్ పరిధిలో పెన్షన్ పంపిణీ నిర్వహించారు. అనేక పంచాయతీల్లో ఎంపీడీవో రాధా రాణి పెన్షన్ దారులకు పెన్షన్ అందించారు. ఆయా సెక్రటేరియట్ పరిధిలో స్థానిక ఉమ్మడి పార్టీ నేతలు సైతం పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఎంపీడీవో రాధా రాణి 6628 మంది పెన్షన్ దారుల్లో 6245 మందికి పెన్షన్ మంగళవారం పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రాధా రాణి వివరించారు.

## సీ.ఎం చంద్రబాబు నాయుడు ను కలిసిన కె.వి.బి పురం టీడీపీ నేతలు



కెవిబిపురం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నికె.వి.బి పురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి మునస్వామి యాదవ్ మరియు పార్టీ సీనియర్ నేత తిమ్మసముద్రం సర్పంచ్ దొరబాబు నాయుడు విజయవాడ ఎయిర్పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిసారు అనంతరం మండలంలోని కొన్ని సమస్యలను పరిస్కరించాలని అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపై మరియు కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులను గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి పార్టీకి సంబంధించి కమిటీ సర్వే చేస్తుందని పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అన్ని సమస్యలు త్వరలోనే పరిస్కరిస్తామని భరోసా ఇచ్చారు లోకేష్ నాయుడు ఓళ్లూరు సర్పంచి సురేష్ మరియు తిరుపతి జిల్లా పాల ఏకిరి సాధికారిక కన్వీనర్ వెంకట కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంప్ ను వినియోగించుకోండి...!!

కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధా రాణి

కెవిబిపురం : కే వి బి పురం మండలంలో 2025 ఏప్రిల్ మూడవ తేదీ నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాలు సారు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశానుసారం ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధా రాణి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.0.6 సంవత్సరంలోపు పిల్లలందరూ ప్రత్యేక ఆధార్ క్యాంప్ ద్వారా కొత్త ఎన్రోల్మెంట్ చేసుకోవాలని తెలిపారు. ఏ ఏ తేదీలలో ఏ ఏ సచివాలయ పరిధిలో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తారో ఆ పరిధిలో దండోరా ద్వారా తెలియపరస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంపీడీవో రాధా రాణి తెలిపారు



## ఘనంగా రథోత్సవం వైభవంగా ఊరేగింపు.



ఉరవకొండ మండలం బూదగవి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి నూతన రథోత్సవం మంగళవారం గ్రామస్తులు ఉరవకొండ పట్టణంలో ఘనంగా డప్పువాయిద్యాల మద్య ఘనంగా ఊరేగించారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు. హనుమంతురాయుడు. మాజీ సర్పంచ్ చిరంజీవి వీరప్పన్న గౌడ్ అఖిల్ గౌడ్ నాగేంద్ర. రఘు కొంటకి ఎర్రి స్వామి బాలరాజు వాల్మీకి హనుమంతు రాయుడు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బీటీరోడ్ నిర్మాణానికి భూమిపూజ



అనంతపురం జిల్లా : ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో గడేకల్లు గ్రామంలో ఒక కిలోమీటర్ జాతీయ రహదారి అంకోల %ుశీ% కృష్ణపట్నం రహదారి నూతన బీటీ రోడ్ ఏర్పాటు చేయడానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గడేకల్లు గ్రామ ప్రజలు, మహిళల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి, పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పాల్తురులో త్రాగునీటి సమస్య పరిష్కారం

పాల్తూరు గ్రామంలో తాగునీరు సమస్యలు ఉన్నందున రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్,



పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ బ్యాలా రాణి ఆధ్వర్యంలో బోర్ ఏర్పాటు చేశారు. మంగళవారం హావలిగి రోడ్ లో బోర్ వేసినట్లు టీడీపీ నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గిడ్డ మరయ్య, గడ్డం మారయ్య, కాలువ మారయ్య, కుమారస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మా పింఛన్ల ముందు ఆ బటన్లెంత

బాపట్ల/పర్చూరు(చీరాల), : “గతంలో బటన్లు నొక్కి దానినే ఘనతగా చెప్పుకొనేవారు. ఆ బటన్లేవీ మేం ఇప్పుడు ఇస్తున్న పింఛన్లకు సరితూగవు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెలలో మొదటి తేదీనే ఇంటింటికి వెళ్లి 98 శాతం పింఛన్లు పంపిణీ చేయగలుగుతున్నామని, ఇందుకు అ?ధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. మళ్లీ రాష్ట్రాన్ని పునర్నిర్మించే వరకు విశ్రమించేది లేదని స్పష్టంచేశారు. మంగళవారం బాపట్ల జిల్లా చినగంజాం మండల పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలోను, పీ 4 లబ్ధిదారులతో జరిగిన కార్యక్రమంలోను పాల్గొన్నారు. ఆ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో స్థానికులతో సీఎం మాట్లాడారు. అనంతరం స్థానిక టీడీపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి గురించి ఆయన మాట్లాడారు. ‘నేను అమరావతిలో ఏసీ రూంలో కూర్చుంటే నేతలు కూడా బద్ధకిస్తారు. అందుకే నేనే ముందుండి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తున్నాను. సైన్యాధిపతి ముందుంటేనే విజయం వరిస్తుంది.” అని వ్యాఖ్యానించారు. పింఛన్ల పంపిణీకి కొత్తగొల్లపాలెం గ్రామాన్ని ఎంచుకోవడానికి కారణం ఉందని తెలిపారు. “ఈ గ్రామంలో ప్రతి ఎన్నికల్లోనూ టీడీపీయే గెలిచింది. మొత్తం జనాభాలో 95 శాతం యాదవ సామాజిక వర్గం ఉంది. వీరు మా పార్టీకి ఆది నుంచీ అండగా ఉంటున్నారు. అందుకే ఈ గ్రామాన్ని ఎంచుకున్నా. నాకు ప్రజలే ముందు...ఆ తర్వాతే మిగిలినవన్నీ” అని స్పష్టం చేశారు. పింఛన్ల పంపిణీలో భాగంలో దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి, వితంతువు బత్తుల జాలమ్మ ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించారు. అనంతరం గ్రామంలోని దేవాలయాన్ని సందర్శించిన పెద్దగొల్ల పూజారి ఆశీస్సులు తీసుకున్నారు. ఊరి స్థితిగతులను తెలుసుకున్నారు.

## పాలిసెట్ 2025 కు

# ఉచిత శిక్షణ.ప్రిన్సిపాల్ సురేష్ బాబు




ధర్మవరం. : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ 2025 కు ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష లు వ్రాసిన విద్యార్థులందరికి ఏప్రిల్ 2 వ తేదీ నుండి పాలిసెట్ కొరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 30-4-25 వ తేదీ న పాలిసెట్ నిర్వహించ బడుతుందని, ఈ పరీక్ష కై ధర్మవరం పట్టణములో కూడా పరీక్ష కేంద్రాలున్నాయని తెలిపారు. పాలిసెట్ కొరకు ఆన్లైన్ లో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చును అని తెలిపారు. పాలిసెట్ కు దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ ధర్మ వరం నందు అనుభవ జ్ను లైన అధ్యాపకులచే ఉచిత శిక్షణ ఇవ్వబడునని, శిక్షణ కాలం లో స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందజేయ బడుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ముస్తాబవుతున్న ధర్మవరం క్రీడా మైదానం.

### జనరల్ సెక్రెటరీ బి సూర్యప్రకాష్




ధర్మవరం : ధర్మవరం గవర్నమెంట్ హై స్కూల్ మైదానంలో ఈ నెల 6 నుంచి 9 వతేదీ జరగనున్న 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర ఛాంపియన్ షిప్ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నామని హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు, హాకీ శ్రీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రెటరీ బి. సూర్య ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ. దివంగత వ్యాయామ ఉపాధ్యాయులు ఊకా అశ్వర్త నారాయణ సార్ జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గతంలో అశ్వర్త నారాయణ సార్ గారి శిక్షణలో చాలామంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగారన్నారు. ఈ టోర్నమెంట్ ను హాకీ ఆంధ్ర ప్రదేశ్ సౌజన్యంతో, హాకీ శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ పోటీ లకు వివిధ జిల్లాల నుంచి 22 జట్లు పాల్గొంటాయన్నారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని వెల్లడించారు. క్రీడాకారులకు భోజన, వసతి, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం హామీలు అమలు

### అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల : ప్రతి నెల 1వ తారీఖున పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శింగనమల నియోజకవర్గం, పుట్లూరు మండలంలోని నాయకునిపల్లి గ్రామంలో వికలాంగులకు, వృద్ధులకు అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తో కలిసి ఇంటింటికి వెళ్లి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేశారు,త్వరలో అన్నదాత సుఖీభవ, తల్లి వందనం హామీలు అమలుచేస్తున్నామని ప్రతి ఒక్కరికీ తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సిఎం నారా చంద్రబాబు నాయుడు చూస్తారని లబ్దిదారులకు భరోసా ఇచ్చారు.అలాగే పుట్లూరు మండల కేంద్రంలో 33,000 రూపాయల వ్యయంతో నిర్మించే పశువులు తాగునీటి తొట్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాలారంగయ్య, పార్టీ నాయకులు పసుపుల శ్రీరామిరెడ్డి, జిసి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోండి.

### పదవతరగతి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలంటూ ప్రచారం నిర్వహిస్తున్న అధ్యాపకులు.

### ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తాం



ధర్మవరం, : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు మంగళవారం పరీక్షా కేంద్రాల వద్దకు అధ్యా పకులు వెళ్లి పదవ తరగతి పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థినిలను కలిసి ప్రభుత్వ కళాశాలలో చేరాలని, నాణ్యమైన విద్యను బోధిస్తామని తెలియజేశారు. ప్రభుత్వ బాలికల కళాశాలలో ఎంపీసీ గ్రూపు, సి ఇ సి, ఒకేషనల్ గ్రూపులతో పాటు ఈ సంవత్సరం కొత్తగా ఎం బైపీసీ కోర్సును ప్రవేశపెడుతున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీలు తప్పకుండా సద్వినియోగం చేసుకుంటారని వారు తెలియజేశారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సంవత్సరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు బ్యాగు, నోట్ బుక్స్ కూడా ఉచితంగా పథకాలు కూడా అందిస్తోందన్నారు. ప్రతి ఏడాది తమ కళాశాలలో ప్రైవేటు కళాశాలల కంటే ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దన్న, ప్రభాకర్, కాంట్రాక్ట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

## పాపిరెడ్డి పల్లి హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్.

### నింధితులను అరెస్టు చూపుతున్న డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ శ్రీధర్.

### విలేఖరుల సమావేశంలో డీఎస్పీ హేమంత్ కుమార్ వెల్లడి.





ధర్మవరం, : రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లికి చెందిన లింగమయ్య హత్యకేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు ధర్మవరం డీఎస్పీ హేమంత్కుమార్, రామగిరి సీఐ శ్రీధర్ లు తెలిపారు.ఈ మేరకు మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలోవారు అరెస్టు వివరాలను వెల్లడించారు. మృతుడు మజ్జిగ లింగమయ్య కుమారుడు మనోహర్ మార్చి 30న తన అత్తగారి ఇంటికి వెళ్తుండగా నిందితులు ఆదర్స్, అతని అనుచరులు మనోహరు అభ్యంతకరంగా హేళన చేశారు. ఈ విషయం మనోహర్ తండ్రి లింగమయ్యకు పోన్ ద్వారా తెలియజేశాడు. నింధితులను తన ఇంటి ముందు కూర్చొని లింగమయ్య ప్రశ్నించారు. ఈ క్రమంలో ఆదర్ నాయుడు వారి ఇంటికి వచ్చి లింగమయ్యనుకటెలతో తలపై దాడి చేశారు. దీంతో లింగమయ్యకు తీవ్ర గాయాలు కాగా అడ్డుకోబోయిన చిన్న కుమారుడు శ్రీనివాసులు గాయపడ్డాడు. ఈ క్రమంలో లింగమయ్య అనంతపురం సవేరా ఆస్పత్రికి తరలించారు. అక్కడ లింగమయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో మృతుని భార్య రామాంజనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ క్రమంలో మంగళవారం రామగిరి శివారులోని 11 కెవి కరెంట్ ఆఫీస్ వద్ద ఉన్న ఆదర్శ్ మనోహర్ నాయుడులను అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు. ఈ కేసును చేదించిన రామగిరి సీఐ శ్రీధర్ ను సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# దుష్టసంస్కృతిపై కొరడా!



'భావప్రకటన స్వేచ్ఛను అణచివేయడం ఒకటి కాదు... రెండు తప్పులతో సమానం. ఎందుకంటే అది చెప్పేవారి హక్కుతోపాటు వినేవారి హక్కునూ ఉల్లంఘిస్తుంది' అంటాడు అమెరికా సంఘ సంస్కర్త, పౌరహక్కుల నేత ఫ్రెడరిక్ డగ్లస్. ఈ రెండింతల తప్పు చేయటం మన ప్రభుత్వాలు దిన చర్యగా మార్చుకున్నాయి. ఈ నేపథ్యంలో పౌరుల భావప్రకటన స్వేచ్ఛ అత్యంత కీలక మైనదని, వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయటం నాగరిక సమాజంలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ధర్మాసనం మొన్న శుక్రవారం తేల్చిచెప్పింది. 'ఆ అభిప్రాయాలతో లేదా ఆలోచనలతో విభేదించవచ్చు. ఆ అభిప్రాయాలకు భిన్నంగా మరో అభిప్రాయాన్ని ప్రకటించటం ద్వారా దాన్ని ఎదుర్కొనాలి తప్ప అణిచేస్తామనటం రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమే అవుతుంది' అని తెలియజేసింది. ఇన్స్టాలో, ఎక్స్లో గుజరాత్ కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్గఢీ పెట్టిన కవిత వల్ల సమాజంలో విద్వేషాలు రగులుతాయని ఆరోపిస్తూ అక్కడి పోలీసులు కేసుపెట్టారు. దీన్ని తప్పుబడుతూ, కేసును కొట్టివేస్తూ ఇచ్చిన ఈ తీర్పు అనేక విధాల ఎన్నదగినది. రాజ్యాంగ విలువల పట్లా, పౌరుల హక్కులపట్లా వీసవెత్తు గౌరవం లేని అనైతిక పాలకులు ఇష్టా రాజ్యంగా రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టడం ఈమధ్య బాగా ముదిరింది. పాలకులు చెప్పిందే తడవుగా తప్పుడు కేసులు పెట్టే పోలీసులు కొందరైతే... వారి మెప్పు కోసం అనవసర ఉత్సాహాన్ని ప్రదర్శించే బాపతు మరికొందరు. ఆంధ్రప్రదేశ్ మొదలుకొని ఎక్కడ చూసినా ఇలాంటివారి హవా నడుస్తోంది. రాజ్యాంగాన్ని బేఖాతరు చేయటమంటే... దాని ప్రసక్తి లేకుండా పాలించాలనుకోవటమంటే హక్కులు లేని అధికారాన్ని చలాయించాలని చూడటమే. గుజరాత్ పోలీసులకు అభ్యంతరకరంగా అనిపించిన కవిత చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.అందులో ఒక మతాన్ని, వ్యవస్థనూ లేదా వ్యక్తిని కించపరిచింది లేదు. దేశద్రోహం పోకడలు రవ్వంతయినా లేవు. 'ఓ రక్త పిపాసులారా వినండి...' అంటూ మొదలయ్యే ఆ కవితలో అలాంటివారికి ప్రేమను పంచుతామన్న సందేశమే ఉంటుంది. అన్యాయానికి ఒడిగట్టినా దాన్ని న్యాయంతోనే ఎదుర్కొంటామంటుంది. ఇందులో పోలీసులకు ఏది అభ్యంతరమనిపించిందో గానీ... వెనకా ముందూ చూడకుండా కేసు పెట్టారు. విచారణ సందర్భంలో గుజరాత్ ప్రభుత్వం తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా 'ఒక్కొక్కరు దీన్ని ఒక్కోవిధంగా విశ్లేషించుకుంటారు' అని పోలీసులను సమర్థిస్తుండగా సృజనాత్మకతను గౌరవించే సంస్కృతి లేకపోవటాన్ని ధర్మాసనం ఎత్తిచూపింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సైతం దాదాపు ఇదే స్వరంతో పోలీసులను తప్పు బట్టింది. రహదారుల బాగుకు నిధుల కోసం ఊరూరా టోల్గేట్లు పెడతామని ముఖ్యమంత్రి చంద్ర బాబు చేసిన ప్రకటనపై వ్యంగ్యంగా, ప్రతీకాత్మకంగా రూపకం తయారుచేయడాన్ని నేరంగా పరిగ ణిస్తూ కేసు పెట్టడాన్ని నిలదీసింది. అవసరాన్నిబట్టి కేసులు పెట్టడం కాక, ఏదో ఒక కేసు పెట్టాలి, ఎవరో ఒకర్ని అరెస్టు చేయాలని చూడటం సరికాదని హెచ్చరించింది. ఇదొక్కటే కాదు... ఇలాంటి కేసులు కూటమి ప్రభుత్వం లెక్కకు మిక్కిలి బనాయిస్తోంది. ఈమధ్యకాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులనూ, కార్యకర్తలనూ అరెస్టు చేయని రోజంటూ లేదు. ఎప్పుడో మూడు నాలుగేళ్లక్రితం సామాజిక మాధ్యమాల్లో పెట్టిన ఏదో పోస్టు కారణంగా ఇప్పుడు మనోవ్యాధి పట్టుకుందని కూటమి లోని మూడు పార్టీల నాయకులూ పోలీస్స్టేషన్లకు పోతున్నారు. అధికారంలో ఊరేగుతున్నవాళ్లు ఫిర్యాదు చేసినంతమాత్రాన కేసులు పెట్టడం సబబా అన్న విచక్షణ కూడా పోలీసులకు ఉండటం లేదు. అధికారపక్షం కేసులు పెట్టడంలోని ఉద్దేశం, దాన్నుంచి ఆశిస్తున్న ప్రయోజనం వారికి తెలియందేమీ కాదు. అయినా ఈ నాటకం యథావిధిగా సాగిపోతోంది. అసమ్మతి గొంతు నొక్కడానికి నిరంతరం ప్రయత్నిస్తూనేవున్నారు. 'ఒక చిన్న కవిత వల్లనో, ఒక స్టాండప్ కామెడీ వల్లనో సమాజంలో భిన్న వర్గాల మధ్య విద్వేషాలు రగులుతాయని ఎలా అనుకుంటున్నారు...మన రాజ్యాంగ మౌలిక సిద్ధాంతాలు అంత బలహీనమైనవనుకుంటున్నారా?' అని సుప్రీంకోర్టు ధర్మాసనం గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించింది. ఇదే మాదిరి సంస్కృతిని అమలు చేస్తున్న అన్ని ప్రభుత్వాలకూ ఈ ప్రశ్న చెంపపెట్టు. నిరంతరం అభద్రతాభావంతో బతు కీడ్చే వ్యక్తులనూ లేదా విమర్శ వల్ల తమ అధికారానికీ, పదవికీ ముప్పుకలుగుతుందనుకునే వారినీ ప్రమాణంగా తీసుకుని దేనిపైనా నిర్ణయానికి రావొద్దని ధర్మాసనం పోలీసులకు హితవు చెప్పింది. కింది స్థాయి కోర్టులు సక్రమంగా వ్యవహరించలేదని గమనించినప్పుడు దాన్ని సరిదిద్దాల్సిన హైకోర్టులు సైతం అదే బాటలో పోతుండటాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. రాజ్యాంగ ఆదర్శాలను ప్రభుత్వాలు అణిచివేయకుండా చూడటం రాజ్యాంగ న్యాయస్థానాలుగా హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టు కర్తవ్యం. కానీ ఇమ్రాన్ ప్రతాప్గఢీ కేసులో గుజరాత్ హైకోర్టు ఆ విషయంలో పూర్తిగా విఫలమైందన్నది సుప్రీం అభిప్రాయం. ఈమాదిరి కేసుల విషయంలో పోలీసులు ఎలా వ్యవహరించాలో ఈ సందర్భంగా ధర్మాసనం సూచించింది. ఫిర్యాదు అందిందే తడవుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయటం కాక, ముందు పోలీసు అధికారి ప్రాథమిక విచారణ జరపాలని ఆదేశించింది. సరైందను కుంటేనే కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఫిర్యాదీదారుకు ఆ సంగతి చెప్పాలని తెలిపింది. సుప్రీంకోర్టు తాజా తీర్పయినా అకారణంగా, అన్యాయంగా కేసులు బనాయించే పాలకుల దుష్ట సంస్కృతికి కళ్లెం వేయగలిగితే ప్రజాస్వామ్యం సురక్షితంగా మనుగడ సాగించగలుగుతుంది.

# సెమికాన్ ఇండియా... అవకాశాల అక్షయపాత్ర



మనం వాడే ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో చాలావరకు ఇతర దేశాల్లో తయారైనవే. భవిష్యత్తు డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతికంగా స్వయంసమృద్ధి సాధించాలన్నది భారత్ లక్ష్యం. ఇందుకోసం పలు శాస్త్ర, సాంకేతిక మిషన్లను ప్రారంభించింది. వాటిలో అత్యంత కీలకమైనది 'భారత సెమీకండక్టర్ మిషన్'. టెక్నాలజీలో స్వావలంబన సాధించే దిశగా ఇదొక మైలురాయి. మనం వాడే ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో చాలావరకు ఇతర దేశాల్లో తయారైనవే. భవిష్యత్తు డిజిటల్ ప్రపంచానికి అనుగుణంగా సాంకేతికంగా స్వయంసమృద్ధి సాధించాలన్నది భారత్ లక్ష్యం. ఇందుకోసం పలు శాస్త్ర, సాంకేతిక మిషన్లను ప్రారంభించింది. వాటిలో అత్యంత కీలకమైనది 'భారత సెమీకండక్టర్ మిషన్'. టెక్నాలజీలో స్వావలంబన సాధించే దిశగా ఇదొక మైలురాయి. రోజువారీ జీవితంలో వాడే మొబైల్ ఫోన్లు, లాప్టాప్లు, ఎల్ఈడీ టీవీలు, వైద్య పరికరాలు, స్మార్ట్ వాహనాలు- ఇవన్నీ సులభంగా పనిచేయడానికి సెమీకండక్టర్ టెక్నాలజీయే కీలకం. సిలికాన్, జర్మేనియం, గేలియం ఆర్సెనైడ్ వంటి పదార్థాలను సెమీకండక్టర్లుగా ఉపయోగిస్తుంటారు. వీటితో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ (ఐసీ) లేదా మైక్రోచిప్స్ను తయారు చేస్తారు. ఇవి ఎలక్ట్రానిక్ వస్తువులకు మెదడులా పనిచేస్తాయి. సాంకేతికత పురోగతిలో సెమీకండక్టర్ల ప్రాధాన్యం పెరుగుతోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ), 5జీ కమ్యూనికేషన్, నానో టెక్నాలజీ, అంతరిక్ష, రక్షణ పరిశోధనలు, గ్రీన్ హైడ్రోజన్ ఇంధన తయారీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ వంటి రంగాల్లో వీటి పాత్ర కీలకంగా మారుతోంది. ఇండియా ఈ రంగంలో స్వయంసమృద్ధిని సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.

ఎందుకు వెనకబడ్డాం?

తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికా లాంటి దేశాలు చాలా ఏళ్ల క్రితమే సెమీకండక్టర్ తయారీలో నైపుణ్యాన్ని సాధించాయి. ప్రపంచ మార్కెట్ను తమ గుప్పిట్లోకి తీసుకున్నాయి. వాటి విజయం వెనక ప్రభుత్వం నుంచి భారీ పెట్టుబడులు, పరిశోధనలకు మద్దతు, పరిశ్రమలతో విద్యాసంస్థల భాగస్వామ్యం, కొత్త టెక్నాలజీలపై నిరంతర నిఘా వంటివి కీలకంగా పనిచేశాయి. భారత్ 1980 దశకంలో కొన్ని ప్రయత్నాలు చేసింది.

# ఆధునిక హంగులతో ధర్మవరం రైల్వే స్టేషన్... పరిశీలించిన అధికారులు.

### -ధర్మవరం రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న రైల్వే అదికారులు.

### ధర్మవరం రైల్వేస్టేషన్ ఆదునీకరణ కోసం కృషిచేస్తున్నాం.



ధర్మవరం, : ధర్మవరం రైల్వేస్టేషన్ ఆధునీకరణ కోసం కృషిచేస్తున్నామని గుంతకల్లు రైల్వేడివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీకాంత్రెడ్డి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ విల్సన్బాబులు తెలిపారు. మంగళవారం సాయం త్రంధర్మవరం రైల్వేస్టేషన్ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్లోని ప్లాటుఫారం, విశ్రాంతి గది, బుకింగ్ కౌంటర్, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్లాటు ఫారం వద్ద డ్రైనేజీ నీరు బయటకు వస్తుండటంతో ప్రయాణీకులు దుర్వాసనతో భరించలేకపోతున్నారని రైల్వేడివిజన్ కమిటి సభ్యులు భీమనేని ప్రసాద్నాయుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు విలేఖరులతో మాట్లాడుతూ... ధర్మవరంలో రైల్వేస్టేషన్ ఆధునీకరణ కోసం రూ.7.50కోట్లకు గాను పేస్-1కింద రూ.3.50కోట్లు ప్రభుత్వం నిదులు రైల్వేస్టేషన్లో జీఆర్పీ, ఆర్పిఎఫ్ భవనాలు మంజూరు చేసిందన్నారు. పాతవి కావడంతో వాటిని కూల్చేయాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించడానికి డబ్బులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. రైల్వే ఆసుపత్రి నిర్మించడానికి ప్రయత్నాలు సాగుతుందన్నారు. అదేవిధంగా విశ్రాంతి గదులలో ఉన్న మురుగు దొడ్లు చాలడం లేదని కావున ప్రతి ప్లాట్ఫారం లో కూడా మురుగుదొడ్ల ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తి వెళ్లడానికి రెండు లేదా మూడు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గుడ్ షెడ్ కొట్టాల వైపు నుంచి వచ్చే ప్రయాణికుల కోసం బుకింగ్ కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బ్రిటీష్ కాలం నాటి కట్టడాలను మొత్తం డెమోలిష్ చేయడం జరుగుతుందన్నారు. 2.5లక్షల కెపాసిటీ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్రం అన్ని సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, సీనియర్ సెక్షన్ సివిల్ ఇంజనీర్ ఉమేష్ కుమార్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ బాబురావు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు మరియు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం, : వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు మరియు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ, భూ కేటాయింపు మరియు రీసర్వే పనుల మీద సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రీ సర్వే లో భాగంగా 31 పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ ట్రూ థింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రౌండ్ వ్యాలిడేషన్ జరుగుతోందని, ఈ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. అలాగే రీసర్వేలో ఏమైనా భూస్వాములకు అభ్యంతరములు ఉంటే వాటిని అర్జీ రూపంలో తీసుకొని, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి విచారణ జరిపి వాటిని పరిష్కరించాలన్నారు. అలాగే రీసర్వే ఉప తహసీల్దార్లు అప్పీళ్ళను స్వీకరించి వాటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. రెండవ దశలో గుర్తించిన ప్రతి మండలానికి రెండు గ్రామాలలో గ్రామ సరిహద్దులు, బ్లాక్ సరిహద్దులు మరియు ప్రభుత్వ భూముల సరిహద్దులను సర్వే చేసి పూర్తి చేయాలన్నారు. రీసర్వే బృందాలు నిర్ణీత సమయంలో క్షేత్రస్థాయిలో రీసర్వే పనులకు హాజరుకావాలని, అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్వే మరియు భూమి రికార్డుల అసిస్టెంట్ డైరెక్టర్ కి సూచించారు.ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ సర్వేయర్ల పనితీరుపైన పరిశీలించడం జరుగుతోందని, ఈ పరిశీలనలో ఎవరి పనితీరు అయిన సరిగా లేదని గుర్తించినచో వారిపైన కఠిన చర్యలు శాఖా పరంగా తీసుకొనడం జరుగుతుందన్నారు. కావున గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వే అధికారులు వారికి వచ్చిన అర్జీలను క్షేత్ర పరిశీలన చేసి సంబంధిత వారికి నోటీసులు జారీచేసి నిర్ణీత సమయములో వాటిపైన సరియైన చర్యలు తీసుకోవాలన్నారు.భూ కేటాయింపు ప్రతిపాదనలపైన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి నియమ నిబంధనల మేరకు నివేదికలను సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు తహసీల్దార్లు కలెక్టర్ కార్యాలయనికి అందజేయాలని ఆదేశించారు. అలాగే భూసేకరణ పనుల మీద సమీక్షలో భాగంగా ముఖ్యంగా 544%ఐ% పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఏమైనా సమస్యలు ఉన్నచో భారత జాతీయ రహదారుల అథారిటీ వారు సంబంధిత తహసీల్దార్ లతో మరియు రెవెన్యూ డివిజన్ అధికారులతో సమన్వయ సహకారం చేసుకుంటూ వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ డివిజన్ అధికారులు వారి డివిజన్లో ఉన్న పెండింగ్ పనుల మీద రోజువారి సమీక్ష జరిపి పురోగతి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, తహసీల్దార్ లు, భారత జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ తరుణ్ కుమార్, కలెక్టరేట్ భూ విభాగపు సూపరింటెండెంట్ రియజుద్దీన్, మండల సర్వేయర్లు, రీ సర్వే ఉప తహసీల్దార్ లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా... ఉట్లమాను....పరుషా.

### -తిలకించడానికి తరలివచ్చిన జనం

### -ఉట్లమాను ఎక్కడానికి పోటీపడుతున్న యువకులు.

### -కన్నులపండువగా ఉట్లమాను పరుష.



ధర్మవరం రూరల్ : ధర్మవరం పట్టణంలోని దుర్గమ్మ దేవాలయం వద్ద ఉట్లమాను పరుష కన్నులపండువగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఉట్లమాను పరుషతో పాటు పలు పోటీలు నిర్వహిస్తారు. మంగళవారం పెద్ద ఎత్తున ఉట్లమాను పరుష సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాధారణంగా మధ్యాహ్నం పరుష ప్రారంభం కావాల్సిఉండగా ఈ ఏడాది ఎక్కువకావడంతో సాయంత్రం 5-30గంటలకు నిర్వహించారు. ఈ ఉట్లమాను పోటీల్లో తమ ప్రతిభ చాటుకోవడానికి పలువురు యువకులు మి త్రులతో కలిసి అక్కడకి చేరుకోవడంతో ఆ ప్రాంతం జనంతో కిక్కిరిసి పోయింది. పరుష సందర్భంగా గాజులు, బొమ్మలు, స్వీట్ల దుకాణాలు భారీగా వెలిశాయి. అదే విధంగా యువతులు, మహిళలు రంగులు చల్లుకున్నారు.

## మోరెపల్లి గ్రామములో పెన్షన్ పంపిణీ కార్యక్రమం



కళ్యాణదుర్గం : పెన్షన్ పంపిణీ చేసి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే,అమిలినేని సురేంద్ర బాబు కాలవ శ్రీనివాసులు, ఏంపి పార్థసారథి,బిటీపీకి తప్పకుండ నేను మీ ఎమ్మెల్యే నీరు తీసుకువస్తం జిల్లాలోనే మీకు తాగునీటికి 170 కోట్లు మీ ఎమ్మెల్యే తెచ్చుకున్నారు కాలవ శ్రీనివాసులు రాయదుర్గం,మీకు ఎమ్మెల్యే అమిలినేని కావడం మీ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం-ఏంపి పార్థసారథి కళ్యాణదుర్గం మండలం మోరెపల్లి గ్రామమలో నేడు పెన్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఏంపి పార్థసారథి, రాయదుర్గం, మడకశిర ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, ఎమ్మెస్ రాజు హాజరయ్యారు వారికీ ఘన స్వాగతం పలికారు గ్రామస్తులు. మొదటగా యన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి పెన్షన్ దారులకు పెన్షన్ పంపిణీ చేసారు. అనంతరం యస్ ఆర్ సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జలయంత్రం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేడు మోరెపల్లి గ్రామమలో పెన్షన్ కార్యక్రమంకు పాల్గొని, యస్ ఆర్ సీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం అందుబాటులో ఉంటామన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ యస్ ఆర్ సీ ట్రస్ట్ ద్వారా మారుమూల గ్రామాలలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. అలాగే మా నియోజకవర్గంకు కొన్ని వాటర్ ప్లాంట్లు కొన్ని కేటాయించాలని ఎమ్మెల్యే అమిలినేని నీ కోరారు. ఖచ్చితంగా బిటీపీ కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో కలిసి నీటిని తీసుకువస్తామని చెప్పరు. ఎంపి పార్థసారథి మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే అమిలినేని మీకు ఎమ్మెల్యేగా రావడమే మీ అదృష్టం అన్నారు. మీకు అయన ఎమ్మెల్యేగా రావడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ వసంతబాబు, డియస్పి రవిబాబు కళ్యాణదుర్గం తహసీల్దార్ భాస్కర్, టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## సాగుభూమిని సారవంతం చేస్తాయి

### ఫారం పాండ్స్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ పిలుపు




పెనుగొండ, : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేస్తున్న పారంపాండ్స్ ను జిల్లాలో విరివిగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి హరి నారాయణ రైతులకు పిలుపు నిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పెనుగొండ రూరల్ పరిధిలోని రా0పురం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధిహామీ కింద చేపడుతున్న పలు పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ తో మరియు డ్వామా ఏపీ పీడితో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పశువుల నీటితొట్టెల నిర్మాణ కార్యక్రమంలో ఆయన పాల్గొని శంకుస్థాపన చేశారు. పంచాయతీ గ్రామంలో నిర్మించిన మినీ గోకులాలను పరిశీలించి, లబ్దిదారులతో ముచ్చటించారు. గ్రామంలో నిర్మితమవుతున్న ఫారం పాండ్స్ ను తనిఖీ చేసిన ఆయన లబ్దిదారులకు యన్.టి.ఆర్. భరోసా పించన్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సాగుభూమిని సారవంతం చేయడం లోనూ, ప్రతి ఏటా రైతులు బహుళ పంటల వైపు మళ్లేలా చేయడంలో ఫారం పాండ్స్ ఎంతగానో సహాయ పడతాయని పేర్కొన్నారు. వ్యవసాయ సాగులో నీటి కొరతను తీర్చి, పంటల దిగుబడిని పెంచడం, తద్వారా రైతుల ఆదాయాన్ని పెంపుదల చేయడం దీని లక్ష్యమని వివరించారు. ఈ పాండ్స్ వలన వర్షపు నీటిని సేకరించి నిల్వ చేసుకోవచ్చుని. నిల్వ చేసిన నీటిని వ్యవసాయానికి, పశువులకు అందించు కోవచ్చని గుర్తుచేశారు. అలాగే చేపల పెంపకం లాంటి వాటిని కూడా చేపట్టేందుకు ఈ ఫారం పాండ్లను వినియోగించుకోవచ్చని రైతులకు స్పష్టం చేసారు. ఇన్ని లాబాలు కలిగి రైతులకు మేలు చేసే ఫారం పాండ్లను విరివిగా చేపట్టేందుకు ముందుకు రావాలని రైతులను కోరారు. ఎంత మంది రైతులు వచ్చినావారందరూఉపయోగించుకునేలా పారం పాండ్స్ ను జిల్లా కలెక్టర్ మంజూరుచేస్తారని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆదెమ్మ ఫారం పాండును పరిశీలించారు, అనంతరం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లను కార్యక్రమం ఎలా అమలు చేస్తున్నారు పరిశీలించారు, అంజనప్ప, గంగమ్మ, రత్నమ్మ, లబ్ధిదారులు పింఛన్ ముచ్చటించారు. అనంతరం అరుణ ఆమె గోకులం షెడ్ను పరిశీలించారు, పశు వులు తాగునీటి తొట్ల నిర్మాణం కార్యక్రమానికి పాల్గొన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, పిడి నర్సయ్య, సెరికల్చర్ జేడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే ప్రజలకు భరోసా వచ్చింది

### ప్రతి నెల ఒకటో తేదీన తలుపుతట్టి పింఛన్ ఇస్తున్నాం

### త్వరలోనే అర్హులందరికీ పింఛన్లు వస్తాయి

### పింఛన్ల పంపిణీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు : చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో ప్రజలకు ఒక భరోసా వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేస్తూ... వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రతినెలా ఒకటో తేదీ ఇంటి వద్దకు పింఛన్ వస్తుందా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లు ప్రజలు ఒక అభద్రతాభావంతో ఉండేవారని... ఇప్పుడే ప్రజలకు ఒక నమ్మకం, భరోసా వచ్చిందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ తలుపుతట్టి పింఛన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హులైన చాలామందికి పింఛన్లు తొలగించారని విమర్శలు చేశారు. ఎలాంటి వికలత్వం లేకున్నా చాలామంది పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. ఇలాంటి పింఛన్లు కచ్చితంగా తొలగిస్తామని.. అలాగే అర్హులైన అందరికీ త్వరలోనే పింఛన్లు వస్తాయని ఆమె స్పష్టం చేశారు.



## హనుమంత వాహనంపై పట్టాభి రాముడు




తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు మంగళవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్వాన్ని బోధించినట్లు ప్రాచీన వ్మాయం నుండి తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు. శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో హనుమద్వాహన సేవను సిరియ తిరువడిగా కీర్తిస్తారు.అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, కొబ్బరినీళ్లు, చందనంలతో అభిషేకం చేశారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్..

### అభివృద్ధిలో రాయదుర్గాన్ని అగ్రభాగాన నిలుపుతాం

### ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

### సజావుగా ఎన్టీఆర్ భరోసా పథకం

### కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమ

### ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో

### అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉంది

### వేసవికాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి

### సమస్యలు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,



రాయదుర్గం, :గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో స్వామివారికి విప్, జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం దేవాలయానికి చెందిన కళ్యాణమండపంలో ప్రజల నుంచి వారు ఆర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ ప్రజలు విప్, జిల్లా కలెక్టర్ కి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ అభివృద్ధిలో రాయదుర్గం నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తాళ్లకెర గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇళ్లు, పెన్షన్లు కావాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామంలో ఒక కోటి 47 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్లను మంజూరు చేస్తామన్నారు. పీహెచ్సి భవనం, సబ్ సెంటర్ పునర్నిర్మానం చేస్తామని, ఇల్లు, స్థలం లేని వారికి ఇల్లు, స్థలం అందించేలా చూస్తామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో స్థలం, ఇల్లు లేని వారు ఉండకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారని, పేదరికం లేని సమాజ నిర్మాణాన్ని సాధించేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పేదల సేవలో ఉండాలని ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారన్నారు. గ్రామాన్ని ఏ రకంగా అభివృద్ధి చేయొచ్చు, అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా అనేది చూసుకొని ప్రభుత్వం నుంచి సహాయం చేసే ఒక మంచి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గుమ్మఘట్ట మండలం తాళ్లకెర గ్రామంలో ఈరోజు ప్రభుత్వ విప్ తో కలిసి పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే సంబంధిత లబ్ధిదారుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం కావాలంటే చేయడం, సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు పెన్షన్ల పంపిణీలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మూడో స్థానంలో ఉందన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సజావుగా చేపట్టడం జరుగుతోందని, పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేసి ఏ గ్రామంలోగానీ, ఏ పట్టణంలోగానీ తాగునీటి సమస్య రాకుండా ప్రతిరోజు ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటన చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. వేసవికాలంలో ఎటువంటి సమస్య లేకుండా తాగునీటిని అందించడంతోపాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ఎలాంటి నీరు తాగుతున్నారు అనేదానిపై నీటి నాణ్యత పరీక్షలు చేపట్టాలని హెల్త్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. కరువు జిల్లాలో ఎక్కడ వర్షం పడుతుందో అక్కడే నీటిని నిలబెట్టేలా వాటర్ స్టోరేజ్ స్ట్రక్చర్స్ ని కూడా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఆ తరువాత గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్టెకు విప్, జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఏడు రోజుల్లోగా పశువుల నీటి తొట్టెను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు రామప్పకు చెందిన పశువుల షెడ్ ను విప్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన పశువుల షెడ్ ను ఉపయోగించుకోవాలని రైతుకు వారు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా పర్యటకశాఖ అధికారి జయకుమార్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఓ రామకృష్ణ, హౌసింగ్ ఏఈ ప్రశాంత్ కుమార్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎక్కడ దాకున్నా బయటకు రప్పిస్తాం

### వైసీపీ అక్రమార్కులకు మంత్రి సవిత హెచ్చరిక

### వారు దోచుకున్న ప్రతి రూపాయినీ ప్రజలకిస్తాం

### తప్పు చేసినవారే బాతు రూమ్ ల్లో జారిపడుతున్నారు

### జగనో టూరిస్ట్..

### కాంగ్రెస్ పిలుపు కోసం ఎదురు చూపులు...

### అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్న సీఎం

### చంద్రబాబు : మంత్రి సవిత



పెనుకొండ : అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు ఎక్కడ దాకున్నా బయటకు తీసుకొస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని స్వాధీనం చేసుకుని, ప్రజలకిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని, తమ ప్రభుత్వం ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోదని తెలిపారు. జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడు రాష్ట్రానికి వచ్చి వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు. పెనుకొండ పట్టణంలోని గడంగ్ వీధి, కుమ్మరిదొడ్డి కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మంత్రి సవిత పంపిణీ చేశారు. ఇంటింటీకి వెళ్లి లబ్ధిదారులను స్వయంగా మంత్రి సవిత పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేకరులతో ఆమె మాట్లాడారు. మొన్న ఉగాది, నిన్న రంజాన్, ఈరోజు పెన్షన్ల పండగను రాష్ట్రంలో జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షలకు పైగా లబ్ధిదారులకు రూ. 2,717 కోట్లు అందజేస్తున్నామన్నారు. సత్యసాయి జిల్లాలో 2.61 లక్షల మందికి రూ.117 కోట్లు, పెనుకొండ నియోజక వర్గంలో 41 వేల మందికి రూ.17 కోట్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉధృతంగా చేపడుతున్నారన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా వితంతవులు, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల మేర పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం, విశాఖ రైల్వే జోన్ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. త్వరలో టీచర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

### పెనుకొండ రూపరేఖలు మారుస్తున్నాం...

అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే పెనుకొండ పట్టణం రూపు రేఖలు మార్చినట్లు మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుతం పెనుకొండ పట్టణంలోనే రూ.5 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పట్టణంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు పూర్తి చేశామని, త్వరలో కోనాపురం, ఇస్లాంపురం రోడ్లను కూడా నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఇటీవలే పెనుకొండ ఆర్చిని అభివృద్ధి చేశామని, త్వరలో పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. పట్టణంలో తాగునీటి కల్పనకు ఇప్పటికే పటిష్ట చర్యలు తీసుకున్నామని మంత్రి సవిత తెలిపారు.

### పశువుల సంరక్షణకు పెద్దపీట

ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని పశువుల సంరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఇప్పటికే నియోజక వర్గ వ్యాప్తం గోకులం షెడ్లు నిర్మాణాలు ప్రారంభించామన్నారు. దీంతో పాటు పశువులకు నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి తాగునీటి తొట్టెలు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. స్వచ్ఛాంధ్రలో పెనుకొండ పట్టణాన్ని ప్రథమ స్థానంలో నిలుపుదామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు.

### ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తాం

జగన్ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులను ఎక్కడ దాక్కున్నా బయటకు రప్పిస్తామని, వారు దోచుకున్న ప్రతి రూపాయిని కూడా స్వాధీనం చేసుకుని ప్రజలకిస్తామని మంత్రి సవిత స్పష్టం చేశారు. గడిచిన అయిదేళ్లు దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలన సాగిందన్నారు. తప్పు చేయకుంటే ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని, రెడ్ బుక్ అంటే భయమెందుకని మంత్రి ప్రశ్నించారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటోందని స్పష్టంచేశారు. తప్పు చేసిన వారే బాత్ రూమ్ లు జారి పడుతున్నారని, వారికి కాళ్లు విరిగితున్నాయని, కొందరు బొంబాయికి ఫ్లైట్ లో వెళుతున్నారని, మరికొందరు మెంటల్ గా డిస్టర్బ్ అవుతున్నారని, ఇంకొందరికి బీపీలు, షుగర్లు పెరిగిపోతున్నాయని ఎద్దేవా చేశారు.

### జగనో టూరిస్ట్...

జగనో టూరిస్ట్ అని, అప్పుడప్పుడూ రాష్ట్రానికి వచ్చి బెంగుళూరుకు వెళ్లిపోతుంటారని మంత్రి సవిత ఎద్దేశా చేశారు. ఆయన అయిదేళ్ల పాటు కళ్లు మూసుకుని కూర్చోవడం వల్లే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ లో చేరడానికి జగన్ చూస్తున్నారన్నారు. ఆ పార్టీ పిలుపుకోసం ఎదురు చూపులు చూస్తున్నారన్నారు. 2014-19 మధ్య అధికారంలో తమ పార్టీ ఉందని, తరవాత 2019-24 మధ్య ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాటం చేశామన్నారు. ఈరోజు వైసీపీ వారు అసెంబ్లీకి కూడా రావడానికి భయపడుతున్నారని, దొంగల్లా వచ్చి వెళుతున్నారని అన్నారు. తామేనాడూ వైసీపీ నాయకులు మాదిరిగా పారిపోలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకతో ప్రతి పల్లెలోనూ

## అంబరాన్ని తాకిన పండుగ సంబరాలు

### మొన్న ఉగాది.. నిన్న రంజా న్

### నేడు పింఛన్లు పండుగ

### మూడు రోజుల పండుగలతో మురిసి ముద్దైన జనం

### సాహెూ చంద్రన్న అంటూ దీవెనలు

### మూగజీవాలు దప్పిక తీర్చే బృహత్తర

### కార్యక్రమం నీటి తొట్టేల నిర్మాణం

### ప్రతి పేద వాడి మొహంలో చిరునవ్వులు

### చూడాలన్నదే చంద్రబాబు ఆశయం

### పింఛన్లు పంపిణీ తోపాటు పశువుల తొట్టెల

### నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పల్లె

### సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె

### రఘునాథ్ రెడ్డి



నల్లమాడ (పుట్టపర్తి ) : కూటమి ప్రభుత్వం రాకతో ప్రజల సంబరాలు పల్లెల్లో అంబరాలంటాయి .మొన్న ఉగాది వేడుకలు ...నిన్న రంజాన్ పర్వదినం... నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెలో ను పేద ప్రజల మొహాల్లో ఒక్కసారిగా పండుగ వాతావరణం నెలకొంది.మూడు రోజులు వరుస పండుగలతో జనం సంబరాల్లో మునిగి తడిసి ముద్దయ్యారు.ఏపీలోని జనం సాహూ చంద్రన్న అంటూ దీవెనలు అందిస్తున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలం యర్రవంక పల్లి లో నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో పశువుల తొట్టెల నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి మొహాల్లో చిరునవ్వులు చిందించాలే ఉద్దేశ్యంతో పీ4 విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఒకవైపు ప్రజల సంక్షేమం తో పాటు గ్రామాలభివృద్ధి కూడా జరుగుతోందన్నారు.గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో అవినీతి తప్పితే అభివృద్ధి చేసింది లేదన్నారు. కనీసం గుంతలు పడిన రోడ్లకు తట్టెడు మట్టి వేసిన పాపనా పోలేదన్నారు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రాష్ట్రంలో 4500 కోట్లతో 3వేల కిమి పైగా సిసీ రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 35000 వేల గోకుల షెడ్డుల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు మూగ జీవాల దప్పిక తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నీటి తొట్టెల నిర్మాణం చేపట్టిందని ,ఇది ఎంతో బృహత్తరమైన కార్యక్రమం అని కొనియాడారు. వేసవిలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకాన్ని అవినీతి మయంగా మార్చారని మండిపడ్డారు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 పల్లెలో పండుగ వాతావరణం నెలకొనే విధంగా మూడు వేల కిలోమీటర్ల పైగా సిసి రోడ్ల నిర్మాణం తో పాటు గోకుల షెడ్ల నిర్మాణం నీటి తొట్టెల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మాజీ మంత్రి కోరారు. అనంతరం రెడ్డిపల్లి , నల్ల సింగయ్య గారి పల్లి ఎద్దుల వారి పల్లి తండా దొన్నికోట పులగంపల్లి పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం తో పాటు పశు నీటి తొట్టెల పనులకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి కార్యకర్తలను మాజీ మంత్రి తో పాటు ఎమ్మెల్యే పరామర్శించి వారికి ధైర్యం నింపారు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల ఎంపీడీవో ఆజాద్ శ్రీనివాస్ రెడ్డి ఎపిఓ సూర్యనారాయణ , స్థానిక సర్పంచులు భారతి భాయి , ప్రభాకర్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ శివశంకర్ టిడిపి సీనియర్ నాయకులు అన్నం లక్ష్మీనారాయణ , దొన్నికోట కేశవరెడ్డి ,ప్రసాద్ రెడ్డి , సలాం ఖాన్, మధు, వేణుగోపాల్, గడ్డం రమణారెడ్డి ,పవన్ , వెళ్ళమద్ది రమణ ,లక్ష్మన్న , బుట్టి నాగభూషణం, మణి, అరవింద్ ,రమణ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెజీషియన్ చారికి ఉగాది పురస్కారం....



(విజయనగరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల అంతర్జాతీయ గోల్డెన్ మెజీషియన్ అవార్డు అందుకున్న శ్రీ చారిని ఉగాది సందర్భంగా సత్కరించి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉమాపతి, ఉమా మహేశ్వరరావు, ఏ.నాగభూషణం, లక్ష్మణరావు నగర మజీషియన్లు మరియు కోర్టు సిబ్బంది ఉచిత రీతిన శ్రీ చారిని సత్కరించి ఆశీర్వాదం అందించారు.

## జామి మండలం తాండ్రగి లో పశువుల నీటి తొట్టెల నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన చేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి, మరియు జిల్లా కలెక్టర్







విశాఖపట్నం, : విశాఖ నగరంలో వృద్ధులు, వితంతువులు ,దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితం పొందేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి వారిని సామాజికంగా, ఆర్థికంగా వారి ఉన్నతకి కృషి చేస్తున్నదని విశాఖ జిల్లా ప్రత్యేక అధికారి కాటమనేని భాస్కర్ మరియు జిల్లా కలెక్టర్ ఎం ఎన్ . హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వారిరువురూ జీవీఎంసీ 4 వ జోన్ 28వ వార్డు పరిధిలోని జె ఎస్ ఎం కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని వృద్ధులు వితంతువులు, దివ్యాంగులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, డయాలసిస్ పేషెంట్లు గౌరవదపమైన జీవితం పొందేందుకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా వారి ఉన్నతకి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం అందించడం జరుగుతుందని అలాగే నేడు 28వ వార్డు జె ఎస్ ఎం కాలనీలో దివ్యాంగులైన పి శరణ్య, వృద్ధులు రాజు, అప్పారావు, వితంతువులు గంగమ్మ , నారాయణమ్మలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందించారు. అలాగే అక్కడ స్థానిక ప్రజలు అర్హులైన చాలామందికి పింఛన్లు రాలేదని వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందించారు. 28 వ వార్డు జేఎస్ఎం కాలనీలో కాలువలు సరిగా లేవని కలెక్టర్ దృష్టికి స్థానికులు తీసుకురాగా వెంటనే ప్రజా ఆరోగ్య అధికారులకు కాలువలను శుభ్రపరచాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పింఛనీ పంపిణీ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) పి ఎం .సత్యవేణి, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏపీడి పద్మావతి, ఏ ఎం ఓ హెచ్ రాజు, శానిటరీ సూపర్వైజర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ,పెందుర్తి మండలం రాంపురం, పినగాడి గ్రామాల పరిధిలో మంగళవారం జరిగిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యమైన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఐఏఎస్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతిలి





## పేదల సంక్షేమానికి సంకేతం - పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, : "ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారుతోంది," అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పెరిగిన పింఛన్లు లబ్ధిదారులకు అందించడంతో పాటు, ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలకు మంచి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోటబొమ్మాళి మండలం క్రిష్టపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు లబ్ధిదారులకు పెరిగిన పింఛన్లను స్వయంగా అందజేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, "ప్రతి నెలా ఒకటో తేదీ పేదల సంక్షేమానికి అంకితమైన రోజు. పెంచిన పింఛన్లు లబ్ధిదారులకు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం," అని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెరిగిన పింఛన్లతో సంతోషం వ్యక్తం చేశారు. టెక్కలి నియోజకవర్గానికి ఇంటింటికి తాగునీటిని అందించేందుకు రూ.460 కోట్లు కేటాయించామని, గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం 2014 2019 మధ్య కాలంలో నిర్మించిన ఇళ్లకు నిధులు ఇవ్వకపోవడంతో, వాటిని చెల్లించుటకు ప్రస్తుత ప్రభుత్వం రూ.1,600 కోట్లు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుల రాజకీయం చేసినా, తాము అభివృద్ధినే నినాదంగా ఎంచుకుని ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా జూన్ నుండి రూ.20,000 ఇవ్వనున్నారని, అలాగే అమ్మకు వందనం పథకం కింద జూన్ నుంచే ప్రతి తల్లికి రూ.15,000 అందజేయనున్నట్లు తెలిపారు. 90 వేల మంది వితంతువులకు త్వరలో పెన్షన్లు అందజేయనున్నారని, రెండు నెలలు పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో రూ.12,000 ఒకేసారి చెల్లించనున్నారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా రూ.50,000లను ఇంటి నిర్మాణం కోసం అందజేస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రతి ఇంటిపై సౌరుపలకలు ఏర్పాటు చేసుకుని మిగులు విద్యుత్తును అమ్ముకునేలా అవకాశాన్ని కల్పించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కోటబొమ్మాళిలో 36 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహించిందని, రీ-సర్వే ప్రక్రియలో భూమి కబడటం లేదని వచ్చిన ఫిర్యాదుల కారణంగా మళ్లీ రీ-సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యంతోనే ముందుకు సాగుతుందని, సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణమూర్తి నాయుడు , కింజరాపు హరిప్రసాద్, కోటబొమ్మాళి తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు..

### ఈద్గా, మజీద్ ల్లో ప్రత్యేక ప్రార్ధనలు..
### ఖాదర్ బాబా దర్బార్ లో..
### 30 రోజుల పాటు ఘనంగా ఇఫ్తార్ విందు..
### ప్రేమ, మానవత్వం, సోదర భావానికి ప్రతీక రంజాన్ : డా. ఏం.డీ ఖలీల్ బాబు









విజయనగరం,: యావత్ ప్రపంచ ఇస్లాం మత ముస్లీం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మార్చ్ రెండో తేదీన మొదలైన రంజాన్ మాసం తొలి రోజు నుంచి ముప్పై రోజుల పాటు ముస్లీం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలను ఆచరించారు. సూర్యోదయం మొదలు సూర్యాస్తమయం వరకు ఆహారం భుజించకుండా, మంచినీళ్ళు కూడా త్రాగకుండా, రోజుకి ఐదు మార్లు నమాజు చేస్తూ కఠోరమైన నియమాలతో రంజాన్ ఉపవాస దీక్షలను పూర్తి చేసుకున్న ముస్లీం సోదరులు శనివారం పవిత్ర రంజాన్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి ఈద్గాలు, మజీద్ ల్లో ఈదుల్ ఫితుర్ నమాజు చేసి ప్రార్ధనలు చేశారు. విజయనగరం బాబామెట్ట ఖాదర్ బాబా దర్గా వద్ద గల మజీద్ లో ముస్లీం సోదరులు నమాజు చేశారు. రంజాన్ మాసం ప్రారంభ రోజు నుంచి సూఫీ సెహన్షా హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలీ దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ఎం డీ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరి(ఖలీల్ బాబు) నేతృత్వంలో దర్బార్ లో ప్రతీ ఏటా నిర్వహించినట్టుగానే ఉపవాస దీక్షా పరులకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారు. సోమవారం రాత్రి కూడా దర్బార్ లో రంజాన్ పండగను పురస్కరించుకుని భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఖలీల్ బాబు మాట్లాడుతూ ప్రేమ, మానవత్వం, సోదర భావానికి రంజాన్ ఒక ప్రతీక అని సందేశమిచ్చారు. అంతకుమునుపు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యే అధితి గజపతి రాజును కలిసి ఖలీల్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దర్బార్ లో జరిగిన రంజాన్ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్ల ఖర్చు

### పట్టణాలతో సమానంగా గ్రామాల్లోనూ వసతులు కల్పించాలన్నదే ధ్యేయం
### గ్రామాల్లో మౌళిక వసతులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్
### బొండపల్లి మండలం ఎం.కొత్తవలసలో ఫించన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్







విజయనగరం, **01 :** రాష్ట్రంలో పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌళిక వసతులు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ప్రవాసాంధ్రుల వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక గత పదినెలల కాలంలో గ్రామాల్లో సిమెంటు రోడ్లు, డ్రెయిన్లు, ఇతర వసతులను కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులను ఖర్చుచేసి వసతులను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కనుమరుగైన పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రస్తుత అభివృద్ధి పనులు చూసి ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. గత పదినెలల కాలంలో బొండపల్లి మండలం ఎం.కొత్తవలస గ్రామంలోనే రూ.1.10 కోట్లతో సి.సి.రోడ్లు, కాల్వల నిర్మాణం పూర్తిచేశామని, మరో రూ.30 లక్షల పనులు జరుగుతున్నాయని చెప్పారు. బొండపల్లి మండలం మరువాడ కొత్తవలస గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద వృద్ధులు, వితంతువులు, విభిన్నప్రతిభావంతులకు సామాజిక ఫించనుమొత్తాల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు, వితంతువులు, విభిన్నప్రతిభావంతుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారికి ప్రభుత్వం తరపున ఫించనుమొత్తాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అసహాయులైన వారికి చేయూత అందించాలనే సదుద్దేశ్యంతో రాష్ట్రంలో ఫించన్ల కోసం ఏటా రూ.33,000 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేస్తోందని చెప్పారు. ఎం.కొత్తవలస గ్రామంలోనే 420 మందికి ప్రతినెలా ఫించను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా ఒకటో తేదీని పేదల దినోత్సవంగా ప్రకటించి ఫించనుదారుల కష్టసుఖాలు తెలుసుకుంటున్నామని వెల్లడించారు. కోరాడ జయమ్మ అనే మహిళకు వితంతు ఫించను మూడు నెలల మొత్తం కింద రూ.12 వేలు, దాసరి సత్యం, దాసరి కుమారిలకు దివ్యాంగుల ఫించను కింద రూ.6000 వంతున అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థుల సమస్యలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలుసుకొని వారి నుంచి వినతులు స్వీకరించారు. గ్రామంలో ఇంటింటి కొళాయిల ఏర్పాటు త్వరగా పూర్తిచేయాలని గ్రామస్థులు కోరగా వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపడతామన్నారు. రెవిన్యూ సంబంధ సమస్యలపై పలువురు వినతులు అందజేయగా సమస్య పరిష్కారం కోసం తెలిపేందుకు సంబంధిత వి.ఆర్.ఓ. అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పలువురు అగ్రిగోల్డ్ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఓ గిరిబాల, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 147కిలోల గంజాయిస్వాధీనం

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.,
### కొట్టక్కి చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపడున్న పోలీసులను చూచి, కారు వదిలి, పరారైన నిందితులు
### సాంకేతికతను వినియోగించి నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన రామభద్రపురం పోలీసులు
### నిందితులను అరెస్టు, గంజాయి స్వాధీనంలో సమర్థవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్








విజయనగరం : రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్ పోస్టు వద్ద గంజాయితో కారు వదిలి, పరారైన నలుగురు నిందితులను అరెస్టు చేసి, 147 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏప్రిల్ 1న నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - రామభద్రపురం పిఎస్ పరిధిలోని కొట్టక్కి చెక్ పోస్టు వద్ద ఫిబ్రవరి 10న రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు చేపడుతుండగా రామభద్రపురం వైపు డిఎల్ 8సి ఎపి 0153 నంబరుగల డస్టర్ కారులో వస్తున్న కొంతమంది వ్యక్తులు 100మీటర్ల ముందు పోలీసులను చూచి, డస్టరు కారును విడిచిపెట్టి, పరారయ్యారన్నారు. విడిచిపెట్టిన వాహనాన్ని తనిఖీ చేయగా కారులో 147కిలోల గంజాయి ఉన్నట్లుగా పోలీసులు గుర్తించి, పరారైన నిందితుల గురించి దర్యాప్తు చేసి, సాంకేతికత ఆధారంతో నిందితులను గుర్తించి, వారిలో నలుగురు నిందితులు (ఎ-2) ఆనందపురం మండలం దుక్కవానిపాలెం గ్రామానికి చెందిన భోగవిల్లి గోవిందరావు (20సం.లు) (ఎ-3) సగురుపల్లి అనిల్ కుమార్ (29సం.లు) (ఎ-4) బంక రామ సురేష్ (25సం.లు) (ఎ-5) ఎ.ఎస్.ఆర్.జిల్లా ముంచంగిపుట్టి మండలం కిలగడ గ్రామానికి చెందిన అంబిడి బాలరాజు (32సం.లు) అనే వారిని అరెస్టు చేసారన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా అనంతగిరి మండలం శివలింగాపురంకు చెందిన (ఎ-1) శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ (42సం.లు) గుర్తించామన్నారు. ఇతనిపై ఇప్పటికే ఎస్.కోట, విశాఖపట్నం సిటీ, అనంతగిరి, హుకుంపేట పోలీసు స్టేషన్లలో 8 గంజాయి కేసులు ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో గంజాయి వ్యాపారం ద్వారా కూడబెట్టిన రూ.2 కోట్ల ఆస్తులను కూడా అటాచ్ చేసామని, ప్రస్తుతం (ఎ-1) శెట్టి ఉమా మహేశ్వరరావు గంజాయి కేసులో అరెస్టుకాబడి జైలులో ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఎ-1 శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ ఒడిస్సా రాష్ట్రం జనత్భయలు ప్రాంతానికి చెందిన (ఎ-7) రాజుపంగి వద్ద గంజాయి కొనుగోలు చేసి, ఎ-2 నుండి ఎ-5, ఎ-6 కోగేష్ (ప్రస్తుతం పరారీలో ఉన్నారు)ల సహకారంతో విశాఖపట్నం, ఢిల్లీకి గంజాయిని తరలిస్తుండేవారన్నారు. ఆనందపురం మండలం దుక్కపాలెంకు చెందిన (ఎ-2) భోగవిల్లి గోవిందరావు, (ఎ-3) సగురుపల్లి అనిల్ కుమార్, (ఎ-4) బంక రామ సురేష్ లు గంజాయిని అక్రమంగా తరలించడంలో క్రియాశీలకంగా పని చేసేవారన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న కిలగడ గ్రామానికి చెందిన (ఎ-5) అంబిడి బాలరాజు (ఎ-1) శెట్టి ఉమా మహేశ్వరరావు (ఎ-7) రాజు పంగి మధ్య గంజాయి కొనుగోలు, విక్రయాల్లో మధ్యవర్తిగా వ్యవహరించే వారన్నారు. ప్రస్తుతం పరారీలో ఉన్న ఎ-6 కోగేష్ ఫిబ్రవరి 9న గంజాయి అక్రమ తరలింపులో పాల్గొని, కొట్టక్కి చెక్ పోస్టు వద్ద డస్టరు కారును వదిలి పారిపోయిన వ్యక్తుల్లో ఒకరని, ఎ-3, ఎ-4లో కలిసి కారులో ప్రయాణించారన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 25న ఎ-1 శెట్టి ఉమా మహేశ్వరరావు ఎ-7 రాజు పంగి వద్ద నుండి గంజాయిని ఎ-5 అంబిడి బాలరాజు సహకారంతో కొనుగోలు చేసి విశాఖపట్నంకు గంజాయిని తరలించా రన్నారు. మార్చి 1న ఎ-2 నుండి ఎ-4 నిందితులు పాడేరు నుండి ఢిల్లీకి రెండు కార్లలో గంజాయిని తరలించినట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితులు (ఎ-6, ఎ-7)లను అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లుగా, కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసిన, అక్రమ రవాణకు కారకులైన, మధ్యవర్తిత్వం వహించిన నిందితుల మిస్టరీ చేధించి, అరెస్టు చేసి, 147 కిలోల గంజాయి, నాలుగు మొబైల్ ఫోన్లు, డస్టరు కారును సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు, రామభద్రపురం కానిస్టేబుళ్ళు వై.రమేష్, ఎస్.రవి, ఎ.ధర్మారావు, పి.నాగార్జునలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను ప్రదానం చేసారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, బొబ్బిలి రూరల్ సిఐ కే.నారాయణరావు, ఎస్బీ సిఐలు ఎ.వి. లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, రామభద్రపురం ఎస్ఐ వి.ప్రసాదరావు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శంబరలో మహా చండీ యాగం



(సాలూరు : శంబర పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో భక్తుల విశ్వాసానికి అనుగుణంగా మహా చండీ యాగం మరియు హోమం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మహా యాగంలో ప్రముఖ పండితులు వేద మంత్రోచ్చారణలతో చండీ యాగాన్ని నిర్వహించి, శాంతి, సమృద్ధి, భక్తజనుల సంక్షేమార్థం ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మంత్రివర్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజల సంక్షేమం కోసం దేవీ అనుగ్రహం కోరారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, "శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి మహిమ అపరిమితం. ఇలాంటి పవిత్ర యాగాల్లో పాల్గొనడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. భక్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుంది. ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, వారికి మద్దతుగా నిలిచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు.

## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట



(విజయనగరం : స్థానిక కె.ఎల్.పురం యాతపేట లో ముత్యాలమ్మ వారి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అన్నదానం కార్యక్రమం నిమిత్తం రూ.5,000/- ల విరాళమును అందజేశారు, అదేవిధంగా స్థానిక టీడీపీ నాయకులు కోరాడ వెంకటరావు రూ.50,000/- ల విరాళమును శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు చేతుల మీదుగా ఆలయ కమిటీ వారికి అందజేశారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com